తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గర్దం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
ఆదివారం
28 జూలై 2024
సంపుటి : 02
సంచిక : 54
పేజీలు : 10
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

## నేడే లాల్ దర్వాజ మహంకాళి బోనాలు



- భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు
- విస్తృతంగా బందోబస్తు ఏర్పాట్లు
- పట్టు వస్త్రాలు సమర్పించనున్న మంత్రులు
- బోనాల సందర్భంగా ట్రాఫిక్ మళ్లీంపు

హైదరాబాద్,
భాగ్యనగరంలోని పాతబస్తీ సింహవాహిని మహంకాళి బోనాల మహోత్సవానికి సర్వం సిద్ధమైంది. జాతర సందర్భంగా లాల్ దర్వాజ ముస్తాబు అయ్యింది. పాత బస్తీలోని సింహవాహిని ఆలయంతో పాటు మరో -మిగతా 2 లో

## మరోమారు పెరిగిన గోదావరి వరద

- భద్రాచలం వద్ద మూడో ప్రమాద హెచ్చరిక
- ధవళేశ్రం వద్ద ఉధృతంగా గోదావరి పరవళ్లు



భద్రాచలం,
ఎగువన కురుస్తోన్న భారీ వర్షాలతో భద్రాచలం వద్ద గోదావరికి వరద ఉధృతి పెరుగుతోంది. గత కొద్ది రోజులుగా తగ్గినట్టే తగ్గి మళ్లీ పెరగడంతో నదీ పరీవాహక ప్రాంత ప్రజలు ఆందోళన చెందుతున్నారు. శనివారం మధ్యాహ్నానికి నీటిమట్టం 52.20 అడుగులకు చేరగా.. రెండో ప్రమాద హెచ్చరిక కొనసాగించారు. తాజాగా, నీటి మట్టం 53 అడుగులకు పెరగడంతో మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. -మిగతా 2 లో



## భట్టి బడ్జెట్ ఒక రాజకీయ ప్రసంగం

- ఆదాయాం చూపకుండా కేటాయింపులు
- ఎక్సైజ్ ఆదాయం గతం కన్నా మిన్నగా చూపారు
- అభూత కల్పనలతో మసిపూసి మారేడుగాయ
- బడ్జెట్ ప్రసంగంలో హరీష్ రావు విమర్శలు

తరంగాలు హైదరాబాద్,
మల్లు భట్టివిక్రమార్క ప్రవేశ పెట్టిన బడ్జెట్ ఒక రాజకీయ ప్రసంగంలా ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. ఆదాయాం చూపకుండా కేటాయింపులు చేశారు. ఒఎక్సైజ్ ఆదాయం గతం కన్నా మిన్నగా చూపారు. అభూత కల్పనలతో మసిపూసి మారేడుగాయ చేశారని మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వ -మిగతా 2 లో



## అవినీతికి పరాకాష్టగా
# కేసీఆర్ పాలన



- పదేళ్లలతో దోపిడీ చేయని రంగం లేదు
- గొర్రెల స్కాం, కేసీఆర్ కిట్లు, బతుకమ్మ చీరల్లో స్కాం
- గొర్రెల పంపిణీ పథకంలో రూ.700 కోట్ల అవినీతి
- అబద్దాలతో సభను ఇంకా తప్పుదోవ పట్టించలేరు
- అసెంబ్లీతో ఘాటుగా సమాధానం ఇచ్చిన సిఎం రేవంత్

తరంగాలు-హైదరాబాద్,
అసెంబ్లీలో బడ్జెట్‌పై చర్చి సందర్భంగా హరీష్ రావు వ్యాఖ్యలకు సిఎం రేవంత్ రెడ్డి ఘాటుగా స్పందించారు. గత బిఆర్ఎస్ సర్కార్ పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. పదేళ్లలో బీఆర్ఎస్ అన్ని రంగాల్లో అవినీతి చేసిందని అసెంబ్లీలో మండిపడ్డారు. గొర్రెల స్కాం, కేసీఆర్ కిట్లు, ఆఖరుకు ఆడ బిడ్డలకు ఇచ్చే బతుకమ్మ చీరల్లోనే స్కాం చేశారని విమర్శించారు. ఇంత జరిగినా సభలో మాజీ మంత్రి హరీశ్... ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని కౌంటర్ ఇచ్చారు. ఇలా తప్పుడు లెక్కలు చెప్పేనే ఎంపీ ఎన్నికల్లో ప్రజలు గుండుసున్నా ఇచ్చారని ఎద్దేవా చేశారు. రంగారెడ్డి జిల్లాలో భూములను కొల్లగొట్టి..చేవెళ్ల -మిగతా 2 లో

## బిఆర్ఎస్ దివళా తీసిన రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నాం



బడ్జెట్‌పై అసెంబ్లీలో వాడీవేడి చర్చ
హరీష్ రావు వ్యాఖ్యలకు ఘాటుగా స్పందన
అడుగడుగునా తిప్పికొట్టిన అమాత్యులు
కెసిఆర్ వచ్చివుంటే సాక్ష్యాలతో సమాధానం ఇచ్చేవారం
హరీష్ రావుకు డిప్యూటి సిఎం భట్టి గట్టిగా కౌంటర్

తరంగాలు-హైదరాబాద్
తెలంగాణ అసెంబ్లీలో బడ్జెట్‌పై రసవత్తర చర్చ నడిచింది. అధికార, విపక్ష సభ్యుల మధ్య పరస్పర ఆరోపణలు, విమర్శలు చోటుచేసుకున్నాయి. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు మొదలు.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పాలసీల్లో జరిగిన అవకతవకలపై చర్చ -మిగతా 2 లో



## ఆదాయ,వ్యయాలకు పొంతనలేని తెలంగాణ బడ్జెట్

వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.2లక్షల కోట్లు
బడ్జెట్‌లో అన్ని రంగాలకు ప్రాధాన్యం
నీతి యాఓగ్ భేటీకి వెళ్లకపోవడం రేవంత్ తప్పు
మండిపడ్డ కేంద్రమంత్రి బండి సంజయ్
తెలంగాణకు కేటాయింపులు లేవనడం అసంబద్ధం

తరంగాలు-కరీంనగర్,
కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు కేటాయింపులు లేవన్న విమర్శలో నిజం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. మహిళలు, యువత, రైతు బడ్జెట్ అని అన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.రెండు లక్షల కోట్లు, యూత్ ఎంప్లాయిమెంట్, స్కిల్ డెవలెప్‌మెంట్ కోసం లక్షా నలభైఎనిమిది వేల కోట్లు, మహిళల అభివృద్ధికి మూడు కోట్లు, గ్రామీణ అభివృద్ధి కోసం రెండు లక్షల ఆరవై ఆరువేల కోట్లు కేంద్ర బడ్జెట్లో కేటాయించినట్లు తెలిపారు. కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు కేటాయింపులు జరిగాయన్నారు. రాబోయే ఐదేళ్లలో 20లక్షల మంది యువతీయువకులకు శిక్షణ ఇచ్చి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని బడ్జెట్‌లో స్పష్టం చేసింది. ఉన్నత విద్యను చదివే విద్యార్థులు పది లక్షల వరకు రుణసహాయాన్ని అందించనుందన్నారు. మూడు కోట్ల మహిళా బడ్జెట్లో లక్షల మంది తెలంగాణ మహిళల కు -మిగతా 2 లో

## వచ్చే 25 ఏళ్లలో
# వికసిత్ భారత్



- ప్రతి ఇంటికీ తాగునీరు, విద్యుత్‌పై చర్చ
- రాష్ట్రాల సహకారంతోనే సాధ్యం
- నీతి ఆయోగ్ తొమ్మిదవ గవర్నింగ్ కౌన్సిల్
- ప్రధాని మోడీ అధ్యక్షతన రాష్ట్రపతి భవన్‌లో భేటీ
- పలు రాష్ట్రాల సిఎంల గైర్హాజరు..మమత వాకౌట్
- వివరాలు వెల్లడించిన సిఎఇవో బీవీఆర్ సుబ్రహ్మణ్యం

తరంగాలు-న్యూఢిల్లీ,
వచ్చే 25 ఏళ్లలో వికసిత్ భారత్ సాధించే దిశగా ప్రధాని మోదీ కీలక సూచనలు చేశారని నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రహ్మణ్యం తెలిపారు. 2047 నాటికి వికసిత్ భారత్ సాకారం అయ్యే ప్రణాళికపై చర్చించామన్నారు. దేశంలో ప్రతి ఇంటికీ తాగునీరు, విద్యుత్ వంటి సదుపాయాల కల్పనపై చర్చించాం. వికసిత్ భారత్‌పై కేంద్రం రూపొందించిన డాక్యుమెంట్‌ను వివరించాం. వికసిత్ భారత్ సాధించడంలో రాష్ట్రాల -మిగతా 2 లో



## కాళేశ్వరంపై కాంగ్రెస్ కుట్రలు

-ఏదైనా జరిగితే వారిదే బాధ్యత
-బిఆర్ఎస్ నేత కెటిఆర్ సంచలన ఆరోపణలు

హైదరాబాద్,
కాళేశ్వరం ప్రాజెక్టుపై గత కొన్నిరోజులుగా బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్‌గా పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో నీటిపారుదల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి (ఓతినితిబబిుస ఢిల్లీ వెళ్లి అక్కడ వరుస సమీక్షలు, కేంద్ర మంత్రులతో భేటీ -మిగతా 2 లో

# నేడే లాల్ దర్వాజ మహంకాళి బోనాలు

(మొదటి తరువాయి)

330 ఆలయాలను శోభాయమానంగా అలంకరించారు. ఆదివారం తెల్లవారుజామున 3 గంటలకు లాల్ దర్వాజ సింహవాహిని అమ్మవారికి జల్లెకడువ నిర్వహించనున్నారు. తెల్లవారు జామున 4 గంటలకు బలిహరణ, ఉదయం 5.30 గంటలకు దేవి మహాభిషేకం అనంతరం యాత్రికులను దర్శనానికి అనుమతిస్తారు. బోనాలను పురస్కరించుకుని లాల్ దర్వాజ సింహవాహిని ఆలయంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, శాలబండ అక్కన్న మాదన్న ఆలయంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, చార్మినార్ భాగ్యలక్ష్మి ఆలయంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పట్టువస్త్రాలు సమర్పిస్తారు. మరోవైపు కార్వాన్ దర్బార్ మైసమ్మ ఆలయంలో మంత్రి దామోదర రాజనర్సింహ, మీరాలం మండి మహంకాళి ఆలయంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, సబ్జీమండి నల్ల పోచమ్మ ఆలయంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పట్టువస్త్రాలు సమర్పిస్తారు. ఇంకా చిలకలగూడ కట్ట మైసమ్మ ఆలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఎన్టీఆర్ నగర్ సరూర్ నగర్ ఖిలా మైసమ్మ ఆలయంలో మంత్రి దనసరి అనసూయ సీతక్క, నాచారం ఉప్పల్ మహంకాళి సహిత మహాకాళేశ్వర స్వామి ఆలయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారు. లాల్‌దర్వాజ బోనాలకు వచ్చే యాత్రికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా 100 ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచినట్లు గ్రేటర్ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. పాతబస్తీ లాల్ దర్వాజ బోనాలు సందర్భంగా 2,500 మంది పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నారు. పాత బస్తీలోని ఫలక్‌నుమా, చార్మినార్, బహుదూర్‌పురా, మీర్‌చౌక్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఈనెల 28, 29 తేదీల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నట్లు నగర ట్రాఫిక్ అదనపు సీపీ విశ్వప్రసాద్ తెలిపారు. ఆదివారం బోనాల ఊరేగింపు, సోమవారం ఘటాల ఊరేగింపు పాతబస్తీలో జరగనున్నాయి. .

## మరోమారు పెరిగిన గోదావరి వరద

(మొదటి తరువాయి)

వరద ఉద్ధృతితో భద్రాచలం పరిసర ప్రాంతాలకు రవాణా స్తంభించింది. దుమ్ముగూడెం వెళ్లే రహదారిలో ప్రధాన రహదారులు నీట మునిగి రాకపోకలు బంద్ అయ్యాయి. స్థానిక ఏఎంసీ కాలనీ చుట్టుపక్కల బ్యాక్ వాటర్ చేరుకోవడంతో బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించారు. కాగా, వరద ఉధృతి మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. గోదావరిలో వరద ప్రవాహం పెరుగుతుండడంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. క్షేత్రస్థాయిలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ జితేష్ ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని.. ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ.. లోతట్టు గ్రామాల ప్రజలను అలర్ట్ చేయాలని సూచించారు. అటు, దుమ్ముగూడెం, పర్ణశాల వద్ద గోదారి నీటిమట్టం 25 అడుగులు దాటింది. సున్నంబట్టి రోడ్డుపైకి గోదావరి నీరు చేరడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అటు, మలుగు జిల్లా వాజేడు మండలం పేరూరు వద్ద గోదావరికి నీటిమట్టం పెరిగింది. ఈ క్రమంలో వెంకటాపురం నుంచి భద్రాచలం వెళ్లే మార్గంలో భోదాపురం, కుక్కతోగు, బల్లకట్టు వాగులు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో రహదారిపైకి నీరు చేరి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. మరోవైపు, తెలంగాణ నయాగరాగా పేరుగాంచిన బొగత జలపాతానికి సైతం వరద పోటెత్తింది. వెంకటాపురం మండలంలో పాలెంవాగు జలాశయం నాలుగు గేట్లు ఎత్తేసి నీటిని దిగువకు వదులుతున్నారు. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి.

## బిఆర్ఎస్ దివళా తీసిన రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నాం

(మొదటి తరువాయి)

వాడీవేడీగా జరిగింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్‌రావు ఒకవైపు.. సీఎం, మంత్రులు ఒకవైపు సవాళ్లు, ప్రతిసవాళ్లు, వివరణలతో సభ దద్దరిల్లింది. బడ్జెట్‌పై చర్చ ప్రారంభమైన తరువాత అధికార పక్షం నుంచి ముఖ్యమంత్రి, మంత్రులు తమ ప్రభుత్వ ఘనతను వివరిస్తుండగా.. విపక్షం నుంచి హరీష్ రావు తనదైన శైలిలో ప్రభుత్వంలోని లోపాలను, తప్పుల ను ఎత్తి చూపారు. సభలో బడ్జెట్‌పై ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ప్రసంగిస్తూ.. గత పదేళ్లలో రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేశారన్నారు. ఉద్యోగులకు వేతనాలు ఇవ్వలేని పరిస్థితికి తెచ్చారన్నారు. అస్తవ్యస్థంగా ఉన్న ఆర్థిక వ్యవస్థను ఇప్పుడిప్పుడే దారికి తెస్తున్నామని అన్నారు. రాష్ట్రాన్ని బాగు చేసే బడ్జెట్‌ను ప్రవేశపెట్టామని.. బీఆర్ఎస్ నేతలకు కంటగింపుగా ఉందన్నారు. తమలాగా వివిధ మార్గాల్లో నిధులు మళ్లించడం లేదని బీఆర్ఎస్ నేతలు భావిస్తున్నారని విమర్శించారు. ఇవాళ ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ సభకు వస్తారని భావించామన్నారు. ఆయన వస్తే అన్నింటికీ సమాధానం చెబుదాం అనుకున్నా మని.. కానీ, ఆయన సభకు రాలేదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎక్సైజ్ శాఖ ఆదాయాన్ని ఒకే కుటుంబం చేతిలో పెట్టారని ఆరోపించారు. ఇది అబద్దాల బ్జడెట్. రూ. 18,228 కోట్లు ఆదాయం స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ ద్వారా ఎలా వస్తుందని బిఆర్ఎస్ నేత హరీష్ రావు ప్రశ్నించారు. ఎలా ఆదాయం పెంచుతారో చెప్పాలి? ఎక్సైజ్ శాఖను చూస్తే కాంగ్రెస్ సిగ్గుతో తలదించుకోవాలి.

## కాళేశ్వరంపై కాంగ్రెస్ కుట్రలు

(మొదటి తరువాయి)

అయ్యారు. ఈ నేపథ్యంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చి ప్రాజెక్ట్‌ల విషయంలో బీఆర్ఎస్ చేసిన తప్పులను ఎండగట్టారు. కమిషన్ల కోసమే ప్రాజెక్ట్‌లు కట్టారని, ఇది పూర్తి చేయడానికి రూ.1.47 లక్షల కోట్లు అవసరమని స్పష్టత ఇచ్చారు. ఈ క్రమంలో కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సందర్శించారు. అనంతరం హైదరాబాద్ వచ్చిన తర్వాత మీడియా సమావేశం నిర్వహించారు. కాళేశ్వరం ప్రాజెక్టును కాంగ్రెస్ వారే ఏమైనా చేశారేమోననే అనుమానం ఉందని అన్నారు. మేడిగడ్డ 28 లక్షల క్యూసెక్కుల నీటి ప్రవాహాన్ని తట్టుకుని నిలబడిందని తెలిపారు. ఏ వరద లేనప్పుడు ప్రాజెక్టు ఎలా కుంగిందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కొందరు ఉద్దేశపూర్వకంగా ప్రాజెక్టును దెబ్బతీశారని తనకు ఎప్పటినుంచో అనుమానం ఉందని స్పష్టంచేశారు. రేపు ప్రాజెక్టుకు ఏదైనా జరగకూడనిది జరిగితే ప్రభుత్వానిదే బాధ్యత అని తేల్చిచెప్పారు. కాళేశ్వరాన్ని ఏదైనా చేస్తారనే అనుమానం కూడా ఉందని తెలిపారు.

# భట్టి బడ్జెట్ ఒక రాజకీయ ప్రసంగం

(మొదటి తరువాయి)

పాలన బాగాలేదని మాటలు చెబితే సరిపోతుందా అని ప్రశ్నించారు. రూ.4.5 లక్షలు లేని జీఎస్‌డీపీని రూ.14 లక్షలకు తీసుకెళ్లింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనన్నారు. అసెంబ్లీలో బడ్జెట్‌పై సాధారణ చర్చను ఆయన ప్రారంభించారు. గత ప్రభుత్వ పాలన బాగాలేదని ఆధారాలు చూపించాలని డిమాండ్ చేశారు. పదేండ్ల పాలనలో ఉన్న సమాచారాన్ని తొలగించారు. కంప్యూటర్ నుంచి తొలగిస్తారేమో కానీ, ప్రజల మెదడు నుంచి తొలగించలేరని పేర్కొన్నారు. అక్షరాలను తొలగిస్తారేమో కానీ, అనుభవాల్ని తొలగించలేరన్నారు. బీఆర్ఎస్ శ్రమను, కాంగ్రెస్ ఎనిమిది నెలల డ్రామాలను ప్రజలు చూస్తున్నారని చెప్పారు. రాష్ట్ర బడ్జెట్ మొత్తం అవాస్తవాలతో నిండి ఉంది. ట్యాక్స్ రెవెన్యూ ఎక్కువ వస్తుందని బడ్జెట్లో పెట్టారు. పన్నేతర ఆదాయంలో రూ.35 వేల కోట్లు వస్తుందని చూపించారు. ఎలా వస్తుందో చెప్పాలని డిమాండ్ చేశారు. విధానాల రూపకల్పన కంటే బీఆర్ఎస్‌ను తిట్టడంపైనే ఎక్కువ దృష్టిపెట్టారన్నారు. గతంలో రుణమాఫీ కోసం భూములు అమ్మితే భట్టివిక్రమార్క, శ్రీధర్‌బాబు విమర్శించారు. ఇప్పుడు రూ.10 వేల కోట్ల విలువ చేసే భూములు అమ్మి నిధులు సమీకరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. మీ మాటపై గౌరవం ఉంటే భూములు అమ్ముకునే ప్రతిపాదన ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సాధ్యంకాని తరహాలో ఆదాయం ఎక్కువ చూపించారని, తప్పనిసరి ఖర్చులను తక్కువ చేసి చూపించారన్నారు. ఏకకాలంలో రుణమాఫీ అన్నారు. బడ్జెట్లో రూ.26 వేల కోట్లు మాత్రమే వస్తున్నది. ఆలస్యం అయిందని రైతుల నుంచి వడ్డీ వసూలు చేస్తున్నారు. ప్రభుత్వం ఆలస్యం చేసి వడ్డీ భారాన్ని రైతులపై మోపుతున్నదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో 200 వందల పింఛన్ ఇస్తే బీఆర్ఎస్ పాలనలో రూ.2వేలకు పెంచామని తెలిపారు. అధికారంలోకి రాకముందు రూ.4 వేలు పింఛన్ ఇస్తామన్నారు. ఆ 4 వేల పింఛన్ ఇంకా నాలుక మీదనే ఉందని ఎద్దేవా చేశారు. రాష్ట్ర బడ్జెట్ అవాస్తవాలతో నిండి ఉంది. ట్యాక్స్ రెవెన్యూ ఎక్కువ వస్తుందని బడ్జెట్లో పెట్టారు. విధానాల రూపకల్పన కంటే మమ్మల్ని తిట్టడంపైనే ఎక్కువ దృష్టి పెట్టారు. నాన్ ట్యాక్స్ రెవెన్యూలో రూ.35 వేల కోట్లు వస్తుందని బ్జడెట్‌లో చూపారు. తప్పనిసరి ఖర్చులను తక్కువ చేసి చూపారు. ఏకకాలంలో రుణమాఫీ అన్నారు. బ్జడెట్‌లో రూ.26 వేల కోట్లు మాత్రమే వస్తోంది. ఆలస్యం అయిందని వడ్డీ రైతుల నుంచి వసూలు చేస్తున్నారు. ప్రభుత్వం ఆలస్యం చేసి వడ్డీ భారాన్ని రైతులపై మోపుతోందని హరీశ్‌రావు విమర్శించారు. మంత్రి కోమటిరెడ్డి హాఫ్ నాలెడ్జ్‌తో మాట్లాడుతున్నారని హరీశ్ రావు అన్నారు. గతంలో డబ్బులిచ్చి టీపీసీసీ తెచ్చుకున్నారని అనలేదా అని ప్రశ్నించారు.

# అవినీతికి పరాకాష్టగా కెసిఆర్ పాలన

(మొదటి తరువాయి)

ప్రాజెక్టును నిర్వీర్యం చేసి..సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు. భారాస ప్రభుత్వ హయాంలో గొర్రెల పంపిణీ పథకంలో రూ.700 కోట్ల అవినీతి జరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. అప్పుల లెక్కలు చెప్పిన హరీశ్‌రావు అమ్మకాల లెక్కలు చెప్పట్లేదు. భారాస హయాంలో రూ.లక్షల కోట్ల విలువైన ఓఆర్‌ఆర్‌ను రూ.7 వేల కోట్లకు అమ్మారు. పదేళ్లలో పాలమూరు జిల్లా ప్రాజెక్టులు పూర్తి చేయలేదు. కేసీఆర్ పాలనలో రంగారెడ్డి జిల్లాలో భూములు అమ్ముకున్నారు. బతుకమ్మ చీరలు అని చెప్పి సూరత్ నుంచి కిలోల లెక్క తీసుకువచ్చి పంపిణీ చేశారు. బతుకమ్మ చీరలు, గొర్రెల పంపిణీపై విచారణకు సిద్ధంగా ఉన్నారా అని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. హరీశ్ నోరు తెరిస్తే అబద్దాలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. నిండు సభలో అబద్దాలు మాట్లాడితే సహించమోన్నారు. మోటార్లకు మీటర్లు పెడుతామని 2017లో అప్పటి ప్రభుత్వం ఒప్పుకుంది నిజం కాదా..అని ప్రశ్నించారు. ఆధారాలతో సహా డాక్యుమెంట్లను హరీశ్ కు ఇస్తున్నామని చెప్పారు. అబద్దాలను రికార్డ్‌ల నుంచి తొలగించకుంటే కొత్త సభ్యులు నిజమనుకుంటారని అన్నారు. బీఆర్ఎస్ నేతలు ప్రజల్ని మభ్యపెట్టాలని చూస్తున్నారని మండి పడ్డారు. సభలో సభ్యులు తప్పు మాట్లాడితే సరిదిద్దాల్సిన బాధ్యత సభానాయకుడిగా తనపై ఉందన్నారు రేవంత్.. ప్రతిపక్షానికి తగిన సమయం ఇచ్చామన్నారు. మంత్రి కోమటిరెడ్డి అన్నట్లు హాఫ్ నాలెడ్జ్ ..కెసిఆర్‌ది ఫుల్ నాలెడ్జ్ అంటూ చేయిచూపుతూ ఎద్దేవా చేశారు. హరీష్ రావు సభను సభ్యులు తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. మోటార్లకు మీటర్ల విషయంలో వాళ్లేదో కేంద్రంతో నిలబడి కొట్లాడినట్లు మాట్లాడుతున్నరు. ఇది అబద్ధం... వారి తప్పులను కప్పి పుచ్చుకోవడానికి సభలో బుకాయించడం సరికాదు. ఈ విషయంలో రికార్డులను సవరించాల్సిన అవసరం ఉంది. మీటర్ల విషయంలో గత ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలను సభ ముందు ప్రవేశపెడుతున్నా. ఆరు నెలల్లో డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్స్ వద్ద మీటర్లు బిగిస్తామని 4 జనవరి 2017న ఒప్పందం చేసుకున్నారు. ఈ ఒప్పందంపై అధికారులు అజయ్ మిశ్రా, రఘుమా రెడ్డి, ఏ.గోపాల్ రావు సంతకం పెట్టారు. మోదీ ప్రభుత్వంతో ఆనాడు ఆరు నెలల్లోగా డిస్టిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్స్‌కు మీటర్లు బిగిస్తామని కేసీఆర్ ఒప్పందం కుదుర్చుకున్నారు. సభలో నోరు తెరిస్తే అబద్దాలు మాట్లాడుతున్న హరీష్ రావు.. వారి హయాంలో జరిగిన ఒప్పందాలను చదువుకుని మాట్లాడాలని సూచించారు. అబద్దాలతో హరీష్ రావు ఊకదంపుడు ఉపన్యాసం ఇస్తున్నారన్నారు. ప్రజలను మభ్య పెట్టాలని చూస్తే వారు నమ్మడానికి సిద్ధంగా లేరని చెప్పారు. 'ప్రజలు శిక్షించినా వాళ్ల ఆలోచన మారలేదు.. అదే ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తున్నారు. లక్షల కోట్ల విలువైన ఔటర్ రింగ్ రోడ్డును రూ.7వేల కోట్లకే తెగనమ్మారు. గొర్రెల స్కీం పేరుతో కోట్ల రూపాయలు దండుకున్నారు. గొప్ప పథకం అని చెప్పిన బతుకమ్మ చీరల్లోనూ అవినీతికి పాల్పడ్డారు. ఆడబిడ్డల సెంటిమెంట్ నూ దోపిడీకి ఉపయోగించుకున్నారు. కురుమ, యాదవుల సోదరులను అమాయకులను చేసి కోట్లాది రూపాయలు దోచుకున్నారు. కాళేశ్వరం ఖర్చు విషయంలోనూ గతంలో ఒకటి చెప్పి...ఇప్పుడు రూ.94వేల కోట్లు అని చెబుతున్నారు. అని ఫైర్ అయ్యారు. తెలంగాణ వ్యాప్తంగా బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఎన్ని భూములు అమ్మిందో లెక్కలు తీద్దామా అని సవాల్ చేశారు. 'మీరు ఎన్ని వేల కోట్ల విలువైన భూములు అమ్మారో లెక్క తీద్దాం. అప్పుల లెక్కలు చెబుతున్నారు... కానీ అమ్ముకున్న లెక్కలు చెప్పడంలేదు. పదేళ్లయినా పాలమూరుకు చేసిందేం లేదు. 20లక్షల కోట్లకు పైగా ఖర్చుపెట్టినా పాలమూరు ప్రాజెక్టులు పూర్తి కాకపోవడానికి కారణం వీళ్లు కాదా? రంగారెడ్డి జిల్లాను ఎడారిగా మార్చారు. గోదావరి జలాలు సముద్రంలో కలుస్తున్నా... రంగారెడ్డి జిల్లాపై నిర్లక్ష్యం వహించారు. రంగారెడ్డి జిల్లా ఆస్తులు అమ్ముకున్నారు కానీ జిల్లాకు సాగు నీరు ఇవ్వలేదు. ప్రజలు బీఆరెస్ కు గుండుసున్నా ఇచ్చినా బుద్ధి మారకుండా ఇలా మాట్లాడటం సరైంది కాదు. అని రేవంత్ సూచించారు.

# వచ్చే 25 ఏళ్లలో వికసిత్ భారత్

(మొదటి తరువాయి)

సహకారం చాలా ముఖ్యం. రాష్ట్రాలు అమలు చేయాల్సిన ప్రణాళికలపై సూచనలు చేశాం. వైద్యరంగంలో తీసుకురావాల్సిన సంస్కరణలపై విస్తృతంగా చర్చించాం అని వివరించారు. నీతి ఆయోగ్ సమావేశంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ రాష్ట్రాలకు పలు కీలక సూచనలు చేశారని సీఈవో బీవీఆర్ సుబ్రహ్మణ్యం తెలిపారు. రాష్ట్రపతి భవన్‌లోని కల్చరల్ సెంటర్‌లో శనివారం నీతి ఆయోగ్ సమావేశం జరిగింది. తొమ్మిదవ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశానికి ప్రధాని మోదీ అధ్యక్షత వహించారు. సమావేశం అనంతరం వివరాలను నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రహ్మణ్యం మీడియాకు వెల్లడించారు. మమతా బెనర్జీకి మాట్లాడే అవకాశం ఇవ్వలేదనటం వాస్తవం కాదు. ప్రతి సీఎంకు మాట్లాడేందుకు 7 నిమిషాల సమయం ఇచ్చాం. ప్రధానంగా రెండు అంశాలపై చర్చ జరిగింది. అలాగే సైబర్ సెక్యూరిటీలో అమలు చేయాల్సిన సాంకేతిక పరిజ్ఞానంపై చర్చించాం. అభివృద్ధి విషయంలో రాష్ట్రాల ప్రణాళికలు కూడా నీతి ఆయోగ్ శ్రద్ధగా విన్నదని, కొన్ని రాష్ట్రాల సూచనలు, వారి ప్రణాళికలు చాలా బాగున్నాయని, తెలంగాణ, తమిళనాడు, కేరళ సహా పది రాష్ట్రాల నుంచి నీతి ఆయోగ్ సమావేశానికి ఎవరూ పాల్గొనలేదని సీఈవో వివరించారు. పలు రాష్ట్రాల సీఎంలు, కేంద్ర పాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు, కేంద్ర మంత్రులతో పాటు నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్, సభ్యులు, ప్రత్యేక ఆహ్వానితులుగా సమావేశంలో పాల్గొన్నారు. జేడీయూ చీఫ్, బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ వ్యవహారశైలి దేశరాజకీయాల్లో మరోసారి చర్చనీయాంశమవుతోంది. ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా ఉన్న నితీశ్ కుమార్ నీతి ఆయోగ్ మీటింగ్‌కు డుమ్మా కొట్టారు. ఉదయం ప్రారంభమైన 9వ పాలక మండలి భేటీలో పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొన్నారు. ఇక ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల్లో పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఒక్కరే ఈ సమావేశానికి హాజరయ్యారు. మిగతా రాష్ట్రాల సీఎంలు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తమ రాష్ట్రాలపై వివక్ష చూపారంటూ నీతి ఆయోగ్ మీటింగ్‌ను బాయ్‌కాట్ చేశారు. అయితే, వికసిత్ భారత్ -2047 అజెండాగా సాగుతున్న ఈ భేటీకి ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో కీలక పాత్ర పోషిస్తున్న నితీశ్ కుమార్ గైర్హాజరు కావడం ఇప్పుడు చర్చకు దారితీస్తోంది. ఈ భేటీకి బీహార్ తరపున డిప్యూటీ సీఎంలు సామ్రాట్ చౌదరి, విజయ్ కుమార్ సిన్హా హాజరయ్యారు. బీహార్‌కు కేంద్రం ప్రత్యేక హోదా కల్పించకపోవడమే ఇందుకు కారణంగా చెప్పుకుంటున్నారు. తమ డిమాండ్‌ను తిరస్కరించడానికి నిరసనగా.. సీఎం నితీశ్ కీలక భేటీని బాయ్‌కాట్ చేసినట్లుగా తెలుస్తోంది.

# ఆదాయ,వ్యవయాలకు పొంతనలేని తెలంగాణ బడ్జెట్

(మొదటి తరువాయి)

ఉపాధి కలిగే అవకాశం ఉందన్నారు. 20లక్షల వరకు గల ముద్ర రుణాలు తెలంగాణ రాష్ట్రానికి కూడా వర్తిస్థాయన్నారు. ప్రధానమంత్రి అవాస్ యోజన కింద గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో నిర్మించే మూడు కోట్ల ఇళ్లలో తెలంగాణకు లక్షల ఇళ్లు వస్తాయని ఆయన తెలిపారు.కరీంనగర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర బడ్జెట్, కాంగ్రెస్ 6 గ్యారంటీలు గాడిద గుడ్డు అని ఎద్దేవా చేశారు. 6 గ్యారంటీలను అమలు చేయలేక కేంద్రాన్ని బద్నాం చేసేందుకు కుట్ర చేస్తోందన్నారు. నీతి ఆయోగ్ సమావేశానికి సీఎం రేవంత్‌రెడ్డి డుమ్మా కొట్టడం దుర్మార్గమన్నారు. కేసీఆర్ బాటలోనే రేవంత్‌రెడ్డి నడస్తున్నట్లుంది. సీఎం తీరు తెలంగాణకు పెద్ద నష్టం. భారత్‌ను నంబర్ వన్‌గా తీర్చిదిద్దడం, కేంద్ర రాష్ట్ర సంబంధాలను బలోపేతం చేయడం నీతి ఆయోగ్ సమావేశం లక్ష్యం. ముఖ్యమంత్రికి ముఖం చెల్లకనే నీతి ఆయోగ్ సమావేశానికి వెళ్లలేదు. కాంగ్రెస్, భారాస నేతలు అవకాశవాదులు. అసెంబ్లీలో రెండు పార్టీలు కలిసే భాజపాకు వ్యతిరేకంగా తీర్మానం చేసింది నిజం కాదా? అవకాశమొస్తే కాంగ్రెస్‌లో భారాస విలీనమవడం ఖాయం అని ఎద్దేవా చేశారు. బ్రోకర్లకు కమీషన్లు ఇచ్చి మర్చంట్ బ్యాంకర్స్ ద్వారా అధిక వడ్డీలకు వేల కోట్లు అప్పు తెచ్చే కుట్రకు కాంగ్రెస్ ప్రభుత్వం తెరతీసిందని మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. అధిక వడ్డీలకు అప్పు తీసుకువస్తే రాష్ట్ర ప్రజలపై మోయలేని భారం పడబోతుందన్నారు. ఈ అంశంపై అసెంబ్లీలో చర్చ జరపాల్సిందేనని చెప్పారు. కాళేశ్వరంపై ఆ రెండు పార్టీలు కలిసి డ్రామాలాడుతున్నాయి. మూసీ రివర్ ఫ్రంట్‌పై కేంద్రాన్ని నిధులు అడిగిన రాష్ట్ర ప్రభుత్వం.. బడ్జెట్లో ఎందుకు భారీ నిధులు కేటాయించలేదో సమాధానం చెప్పలేదని బండి సంజయ్ విమర్శించారు.

# భూనిర్వాసితులపై ప్రభుత్వం మొండి వైఖరి వీడాలీ

తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం

2013 భూ సేకరణ చట్ట ప్రకారం బహిరంగ మార్కెట్ విలువ ఆధారంగా మూడు రేట్లు పరిహారం ఇవ్వాలని ఆర్డీవోను అడ్డగించిన సిపిఎం నాయకులు రైతులు శనివారం సిపిఎం పోరుబాటలో' భాగంగా మండల వ్యాప్తంగా నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం చేపట్టిన ధర్నాకార్యక్రమంకొనసాగుతుండగా గౌరెల్లి భద్రాచలంభూనిర్వాసితులతో స్థానిక రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరైన ఆర్డీవోను సిపిఎం నాయకులు రైతులతో కలిసిఅడ్డుకున్నారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెలరాజయ్య,మండల కార్యదర్శి సిర్పంగి స్వామిలుమాట్లాడుతూ మండల పరిధిలోని గౌరెల్లి- భద్రాచలం మరియు త్రిబుల్ ఆర్ రోడ్డు నిర్మాణంలో అనేకమంది పేదల,చిన్న సన్నకారు రైతులు భూములు కోల్పోతున్నారని ప్రభుత్వం వారికి ఇచ్చే పరిహారం కేవలం రిజిస్ట్రేషన్ వ్యాల్యూ ప్రకారం ఇవ్వడం వల్ల వారు తీవ్రంగా నష్టపోతున్నారని ప్రభుత్వం వెంటనే బహిరంగ మార్కెట్లో భూములకున్న విలువను ఆధారం చేసుకుని మూడు రెట్ల పరిహారాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం రైతులను విడదీస్తూ వారిని ఐక్యం కాకుండా




ఒకేసారినిర్వాసితులతో సమావేశాలు నిర్వహించకుండా కేవలం రెండు,మూడు గ్రామాలతోసమావేశాలు ఏర్పాటు చేసి వారిని మోసం చేస్తుందనిరైతులందరూ ఐక్యం కావాల్సిన అవసరంఉందనిపిలుపునిచ్చారు ఒక గ్రామంలో ఉన్న భూములకు ఒకే రిజిస్ట్రేషన్ వ్యాల్యూ ధర లేదని దీనివల్ల ఒకే గ్రామంలో రైతులు రెండు మూడు రకాల పరిహారాన్ని అందుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని ప్రభుత్వం దీనిపై పునరాలోచన చేసి బహిరంగ మార్కెట్ ధర ప్రకారం మూడు రెట్ల పరిహారాన్ని చెల్లించాలని డిమాండ్ చేశారు లేదా ప్రభుత్వం భూములు కోల్పోతున్న భూనిర్వాసితులందరికీ భూమికి,భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను నిలువునా ముంచే ఈ చర్యలను వెంటనే మానుకోవాలని స్థానిక ఎమ్మెల్యే ఎంపీలు నిర్వాసితుల పక్షాన నిలబడాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మండల వ్యాప్తంగా నెలకొన్న స్థానిక సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతూ ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు వెంకటేశం చీర్క శ్రీశైలం రెడ్డి కలకూరి రామచందర్ సిపిఎం మండల కమిటీ సభ్యులు కొండే కిష్టయ్య,వాకిటి వెంకటరెడ్డి, బుగ్గ చంద్రమౌళి,దుబ్బ లింగం, కవిడే సురేష్, కల్యూరి ముత్యాలు, భీమనబోయిన జంగయ్య, నాయకులు దొడ్డి బిక్షపతి,దయ్యాల సత్యరాములు,కొమ్ము స్వామి,వేముల నాగరాజు, కందకట్ల సాయి రెడ్డి,బందారపు ధనంజయ, కొమ్మిడి సత్తిరెడ్డి, వరికుప్పల శంకరయ్య, నారి రామస్వామి, వేముల లక్ష్మయ్య, ఉంద్రాటి పాపయ్య, ఆలకుంట్ల నరసింహ, మారబోయిన ముత్యాలు, పోలేపల్లి పెద్ద స్వామి, సలిగంజి మురళీకృష్ణ, ఇమ్రాన్, రైతులు,నిర్వాసితులు పాల్గొన్నారు.

## సీతారామ ఎన్ఎస్పి లింక్ కెనాల్ తనిఖీ చేసిన మంత్రి తుమ్మల



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :

సీతారామ, ఎన్ఎస్పి ప్రాజెక్టుల లింక్ కెనాల్ పనుల పురోగతిని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఏన్కూరు మండలం హిమాంనగర్ వద్ద శనివారం క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతుల సహకారంతో ఎర్త్ వర్క్స్ పూర్తయినట్లు, స్ట్రక్చర్ ల పనులు తుది దశలో ఉన్నట్లు మంత్రి తెలిపారు. సుమారు 70 కోట్ల ఖర్చుతో లక్షన్నర ఎకరాలకు సాగునీరు అందించే ప్రాజెక్టని తెలిపారు. పనులు ఆగకూడదని, లేబర్, మెషినరీ పెంచి పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా అన్ని చర్యలు చేపట్టాలని అన్నారు. యుద్ధప్రాతిపదికన పనులు కొనసాగించి, ఆగస్టు నెలలో ముఖ్యమంత్రి జిల్లా పర్యటన నాటికి పనులు పూర్తి అయ్యేలా కార్యాచరణ చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నీటిపారుదల శాఖ ఇంజనీర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకం

**–టీజేఏ నూతన జిల్లా అధ్యక్షుడిగా ఎంపికైన పంతం సురేందర్ కు శుభాకాంక్షలు తెలిపిన ఝాన్సీ రెడ్డి**





తరంగాలు/తొర్రూర్

తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా నూతన అధ్యక్షుడిగా పంతం సురేందర్ ఎంపికైన సందర్భంగా తొర్రూరు కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిని, స్థానిక జర్నలిస్టు సంఘ నాయకులతో మర్యాదపూర్వకంగా కలిసి ఆమెను శాలువాతో సత్కరించడం జరిగింది. అనంతరం , నూతన అధ్యక్షుడిగా ఎంపికైన పంతం సురేందర్ కు మిఠాయిని అందజేసి ఝాన్సీ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని, ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా పనిచేస్తూ సమాజంలో జరుగుతున్న అన్యాయాలను అక్రమాలను అరికట్టుటకు, నిరంతరం నిజమైన వార్తలు రాస్తూ సమాజ మార్పుకు కృషి చేయాలన్నారు. ప్రజా సమస్యలను వెలికి తీసి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమాజ శ్రేయస్సు కు దోహదపడాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగ సురేందర్ ఎంపిక కావడం అభినందనీయమన్నారు. ఇచ్చిన బాధ్యతను కర్తవ్యా దీక్షతో పనిచేసి సమాజంలో మంచి గుర్తింపును సాధించి భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలవాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో, తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ స్థానిక జర్నలిస్టు నాయకులు ధర్మారపు యాకయ్య పస్తం సాంబ కొండ్లె ఉమేష్ జలకం శివ కుమార్, బట్టి అనిల్, మడి పెద్ది దిలీప్ ,బూరుగు శ్రీకాంత్ ,ఎండి బషీర్ గాదె కృష్ణ మనోహర స్వామి , మంగళపల్లి నాగరాజు ,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు జడ్జిని మర్యాద పూర్వకంగా కలిసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



తరంగాలు ,ఆలేరు ఆర్సీ :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య శనివారం రోజు హైకోర్టు జడ్జి వేణు గోపాల్ ని మర్యాద పూర్వకంగా కలిసినారు. వీరివెంటా యాదగిరిగుట్ట కాంగ్రెస్ ముఖ్య నాయకులు ఉన్నారు.

# పూర్తి కావస్తున్నా చెక్ డ్యామ్ నిర్మాణ పనులు

**–ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు త్వరలోనా ఉప్పలపహాడు, సికిందర్ నగర్ చెక్ డ్యామ్లు నిర్మాణం చేపట్టాలి**

తరంగాలు ,ఆలేరు ఆర్సీ :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మరియు మోటాకొండూర్ మండలాల్లో బిక్కేరు వాగుపై చెక్ డ్యామ్ ల నిర్మాణానికి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కృషితో మంజూరు చేయించిన ఆత్మకూరు(ఎం)మండలంలోని కోరటికల్ వద్ద చెక్ డ్యామ్ కి 4. 6 కోట్లు మరియు ఉప్పలపహాడు వద్ద చెక్ డ్యామ్ కి 4 కోట్లు రూపాయలు మరియు మోటాకొండూర్ మండలంలోని సికిందర్ నగర్ వద్ద చెక్ డ్యామ్ నిర్మాణానికి 3. 6కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. ఆత్మకూరు(ఎం)మండలంలోని కొరటికల్- ఆత్మకూరు(ఎం)గ్రామాల మధ్యలో నుండి ప్రవహించే బిక్కేరు వాగుపై 4.6 కోట్ల రూపాయలతో చెక్ డ్యామ్ నిర్మాణం పూర్తి కావస్తున్నది . ఈ చెక్ డ్యామ్ పూర్తైతే 750 మీటర్ల దూరం వరకు నీరు నిల్చిఉంటుంది. ఈ చెక్ డ్యామ్ నిర్మాణంతో నిల్చి ఉన్న నీటి వలన చుట్టుపక్కల ఉన్న భూములలోకి నీరు చేరిన భూగర్భజలాలు పెరుగుతాయి. భూగర్భజలాలు





పెరగడంతో పరిసర ప్రాంతాల్లోని రైతులకు పంటలు సాగు చేయడానికి ఉపయోగ పడుతాయనీ రైతులు అన్నారు. ఇలాంటి చెక్ డ్యామ్ నిర్మాణాలు నీటి వాలుప్రాంతాల్లోను, వాగులు వంకలు వంటి వాటిపై నిర్మిస్తే భూగర్భజలాలు పెరిగి రైతులు భూములను సాగులోకి తీసుకుని వస్తారని రైతులు అన్నారు. భారీ వర్షాలు పడకపోవడంతో చెక్ డ్యామ్ నిర్మాణ పనులు సజావుగా సాగి పూర్తి కావచ్చింది. త్వరలోనే పూర్తిఅయ్యాతే చెక్ డ్యామ్ ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు జరగవచ్చు అని పరిసర ప్రాంతాల్లో భూములు ఉన్న రైతులు అన్నారు. ఈ చెక్ డ్యామ్ నిర్మాణానికి ప్రభుత్వం నుంచి అనుమతులు మంజూరు చేయించి త్వరగా నిర్మాణం పూర్తి కావటానికి సహయ సహకారాలు అందించిన రైతు బాంధవుడు ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకీ,ఐబీ డిఈఈ ఎం సునీల్ ప్రసాద్, ఏఈఈ వెంకటరమణ, ఇతర అధికారులకీ ధన్యవాదాలు తెలియజేసిన పరిసర ప్రాంతాలలోని రైతన్నలు. ఉప్పలపహాడు మరియు సికిందర్ నగర్ ప్రాంతాల్లో చెక్ డ్యామ్ నిర్మాణం త్వరగా చేపట్టాలని కోరుతున్న రైతులు. ముందుకు రాని కాంట్రాక్టర్లు. ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యేని ఆయా పరివాక ప్రాంతాల్లోని రైతులు ఈ చెక్ డ్యామ్లు నిర్మాణం జరిగేలా చూడాలని కోరుతున్న ఉప్పలపహాడు మరియు సికిందర్ నగర్ గ్రామాల రైతులు, ప్రజలు.

# గాంధీ సెంటర్ వద్ద నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దహనం చేసిన కాంగ్రెస్ నాయకులు





**–కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్టానికి చిన్నచూపు –తొర్రూరు మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమరాజశేఖర్**

తరంగాలు/ తొర్రూర్...

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేశారని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమరాజు శేఖర్ కాంగ్రెస్ నాయకులతో కలిసి కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేశాడని ఆరోపిస్తూ గాంధీ సెంటర్ వద్ద నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్రానికి అనేక హామీలు ఇవ్వడం జరిగిందని, తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ తరపున 8 మంది ఎంపీలు,8 మంది ఎమ్మెల్యేలు,ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసినప్పటికీ బిజెపి నాయకులు బడ్జెట్ పై మాట్లాడకపోవడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ కొత్తగా ఏర్పడిన రాష్ట్రమని చిన్నచూపు చూడటం సరికాదు అన్నారు. ప్రజలకు న్యాయం చేస్తారని ఆలోచించి ఎంపీలను,ఎమ్మెల్యేలను ఇచ్చిన కూడా తెలంగాణను బడ్జెట్లో మాత్రం చిన్నచూపు చూడటం తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేసినట్టే అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అన్యాయం మొదటినుండి తెలంగాణ పట్ల ప్రధాని నరేంద్ర మోడీ సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నాడని అన్నారు. ప్రధాని మోడీ ఏపీ,బీహార్ సీఎంలకు భయపడి అధిక నిధులు కేటాయించి తెలంగాణకు బడ్జెట్ కేటాయించకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగిందని,రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు పరిశ్రమకు, ములుగులో గిరిజన యూనివర్సిటీకి నిధులు కేటాయించకపోవడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం జరిగిన పార్లమెంట్ లో మాట్లాడని బిజెపి పార్టీకి ఎంపీలు, ఎమ్మెల్యేలు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రానికి అన్యాయం చేసిన బిజెపి ప్రభుత్వంపై అన్ని రాజకీయ పార్టీలు పోరాటాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాలు, యూత్ నాయకులు, సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంకుడు గుంతల నిర్మాణ పనులు పరిశీలించిన అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :

సహజ వనరుల నిర్వహణలో భాగంగా కలెక్టరేట్లో నిర్మిస్తున్న ఇంకుడుగుంతల నిర్మాణ పనులను అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ శనివారం తనిఖీ చేశారు. భూగర్భ జలాల వృద్ధికి ఇంకుడుగుంతలు ఎంతో దోహదం చేస్తాయని అదనపు కలెక్టర్ ఈ సందర్భంగా అన్నారు. పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. అనంతరం కలెక్టరేట్ వద్ద చేపడుతున్న బస్ షెల్టర్ నిర్మాణ పనులను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ప్రజలు, ఉద్యోగుల సౌకర్యం కొరకు కలెక్టరేట్ వద్ద అన్ని బస్సులు ఆగేలా చర్యలు చేపట్టినట్లు అదనపు కలెక్టర్ అన్నారు. బస్ షెల్టర్ నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని, పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యానవన అధికారి వెంకట రమణ, అధికారులు తదితరులు ఉన్నారు.

# యాదాద్రి జిల్లాను విస్మరించిన రాష్ట్ర బడ్జెట్

**-సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు**




తరంగాలు ,ఆలేరు ఆర్సీ :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) విస్తృతస్థాయి కౌన్సిల్ సమావేశం జేఎఎస్ ఫంక్షన్ హాల్ లో మారుపాక వెంకటేశం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు ,జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి హాజరయ్యారు. సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్లో యాదాద్రి జిల్లాలో ఉన్న అనేక సాగునీటి విషయంలో బునాదిగాని కాల్వ, పిలాయి పల్లి కాలువ, బస్వాపురం గంధ మల్ల రిజర్వాయర్లు, మూసి ప్రక్షాళనకు ఒక రూపాయి కూడా రాష్ట్ర బడ్జెట్లో పెట్టలేదని, జిల్లా అభివృద్ధి కోసం బడ్జెట్లో నిధులు కేటాయించడం విస్మరించారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే గొప్ప యాదాద్రి దేవాలయం నిధులు లేక పనులు ఆగిపోయాయని వచ్చిపోయే వేలాదిమంది భక్తులకు సౌకర్యాలు కనిపించడానికి రాష్ట్ర బడ్జెట్లో నిధులు కేటాయించాలి అన్నారు. జిల్లాలో ఆరు మున్సిపాలిటీలు వెనుకబడి ఉన్నాయి ప్రతి మున్సిపాలిటీకి కనీసం 100 కోట్లు రూపాయలు బడ్జెట్లో ఇవ్వలేదని అన్నారు. జిల్లాలోని శాసనసభ్యులు అధికార పార్టీలో ఉన్నారు కాబట్టి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి నిధులు తేవాలని కోరారు. శాసనసభ్యులు ఈ విషయంలో చొరవ తీసుకొనని యెడల ప్రజలు క్షమించరని హెచ్చరించారు. బునాది గాని కాలువను తక్షణమే పూర్తి చేయడానికి ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలని ఈ బడ్జెట్ సమావేశాల అనంతరం పూర్తి చేయని యెడల ఆందోళన కార్యక్రమాలు చేయడానికి సిపిఐ సిద్ధంగా ఉందని అన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు మాట్లాడుతూ మండల హెడ్ కోటర్ లో గల భువనగిరి బస్ స్టాప్ నుండి ఊరిలోకి వెళ్లే రోడ్డు శివాలయం వరకు ఈ వర్షం కారణాలవల్ల అధ్వానంగా మారి కనీసం వాహనాలు రాకపోకలకు ప్రమాదంగా ఉందని అదే విధంగా రహీంఖాన్ పేట స్టేజి వద్ద సుమారు పది గ్రామాలకు కేంద్రంగా ఉండడం వల్ల ఆర్టీసీ అధికారులు స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకుని ఎస్ ఆర్ లో స్టాఫ్ గా నమోదు చేసి బస్సులు ఆపే విధంగా చూడాలని ఇట్టి సమస్యలు పరిష్కారం కానీ యెడల భవిష్యత్తులో భారత కమ్యూనిస్టు పార్టీ ఆందోళన కార్యక్రమాలకు సన్నద్ధం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత సంఘం రాష్ట్ర నాయకులు పాశికంటి లక్ష్మీనరసయ్య, కుసుమాని హరిచంద్ర, మండల కార్యదర్శి జల్ది రాములు, జక్క దయాకర్ రెడ్డి, మహిళా సంఘం గౌరవ అధ్యక్షులు గుర్రం రాజమణి, సోలిపురం లింగారెడ్డి, సుల్తాన్ పురుషోత్తం యాసబుచ్చిరెడ్డి, కసరబోయిన సత్తయ్య, కల్వల నరసయ్య, మారుపాక అంజయ్య, ఎండి నయీం, మారుపాక యాదయ్య, మల్లేశం, సోమనబోయిన నరసింహ తదితరులు పాల్గొన్నారు

# విద్యారంగానికి 7.31శాతం నిధులు కేటాయించడం అన్యాయం

**-ఖమ్మం బడ్జెట్ ప్రతులను దగ్ధం చేసిన పి డి ఎస్ యు-పి వై ఎల్ సంఘాల నేతలు**



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :

విద్యారంగానికి 7.31శాతం నిధులు కేటాయించడం అన్యాయం అని ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోళ్ల లక్ష్మీనారాయణ, ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గోకినపల్లి మస్తాన్ ఆరోపించారు. విద్య రంగానికి తక్కువ నిధులు కేటాయించడాన్ని నిరసిస్తూ ఖమ్మంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ దగ్గర పి డి ఎస్ యు పి వై ఎల్ ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతులను నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా. పి వై ఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోళ్ల లక్ష్మీనారాయణ పిడిఎస్యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి మస్తాన్ పాల్గొని మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి తీవ్ర కోతలను మిగిల్చారని ఆరోపించారు. ఈ కేటాయింపులు విద్యారంగా అభివృద్ధికి ఏమాత్రం సరిపోవని మండిపడ్డారు. సంక్షోభంలో ఉన్న విద్యారంగాన్ని ప్రక్షాళన చేసి అభివృద్ధి చేయాలంటే కనీసం రాష్ట్ర బడ్జెట్లో 30శాతం నిధులను విద్యారంగానికి కేటాయించాలన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ సమస్యను పరిష్కరించేలా ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లోనే జాబ్ క్యాలెండర్ ప్రకటించి కాంగ్రెస్ పార్టీ తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. గురుకుల ఉపాధ్యాయ అర్హత సాధించి, గురుకుల బోర్డు అవకతవకల వల్ల నష్టపోయిన అభ్యర్థులకు న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీస్ రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయించేలా ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలన్నారు. లేనిపక్షంలో విద్యార్థి నిరుద్యోగులను కలుపుకొని పెద్ద ఎత్తున అసెంబ్లీ ముట్టడిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఉమాశంకర్ సర్వేందర్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవకు గుర్తింపు గా నారీ శక్తి పురస్కారం

**-అందుకున్న తవిటి స్వప్న,పాశం శ్యామల, నూనెముంతల పద్మ,కంది చంద్ర కళ రెడ్డి**



తరంగాలు ,ఆలేరు ఆర్సీ :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల కేంద్రానికి చెందిన తవిటి స్వప్న వెంకటేశ్వర్లు,పాశం శ్యామల లింగారెడ్డి, మోటాకొండూర్ మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన నూనెముంతల పద్మ సంతోష్,గత కొన్ని సంవత్సరాలుగా మహిళా సంఘాలకు ఉత్తమ సేవలు అందిస్తున్నందుకు, నాంచారిపేట గ్రామానికి చెందిన కంది చంద్ర కళ రెడ్డి స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు జర్నలిస్ట్ రంగంలో ప్రతిభ కనబరిచినందుకు గాను హైదరాబాదులోని సుప్రభాత్, హబ్సిగూడలోని శ్రీ ప్రగతి ఫౌండేషన్ , వల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురుపూజ మహోత్సవ అవార్డు కార్యక్రమంలో బాగంగా నారి శక్తి పురస్కారం సినీ ప్రముఖులు దొరై స్వామి,సినీ హీరోయిన్ వాన్య అగర్వాల్, చిక్కడపల్లి సీఐ సీతయ్య,వి ఆర్ శ్రీనివాస రావు, మధుకర్ గౌడ్ ల చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా నారీ శక్తి పురస్కారం అందుకున్న వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు మహిళలు ఎన్ని అవకాశాలు కల్పిస్తున్న కూడా వాటిని వినియోగించుకోవడం మహిళలు వెనుకబడుతూనే ఉన్నారు అని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ఎదగాలని ఆకాంక్షించారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఎదిగేందుకు మా మహిళా సంఘాలు నిరంతరం వారికి చైతన్య పరచడానికి కృషి చేస్తున్నాయని అన్నారు. మా సేవలకు గుర్తించి పురస్కారం అందించిన వల్లూరి ,ప్రగతి ఫౌండేషన్ చైర్మన్ లకు, నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో మరింత ఉత్సాహంగా మా బాధ్యతలు నెరవేరుస్తామని తెలిపారు.

## మోత్కూర్ రెవిన్యూ డివిజన్, అసెంబ్లీ నియోజకవర్గంగా ప్రకటించాలి

**-తహసీల్దార్ కి వినతిపత్రాన్నిఅందించిన బిజెపినాయకులు**



తరంగాలు ,ఆలేరు ఆర్సీ :

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్ ఆధ్వర్యంలో మోత్కూర్ రెవెన్యూ డివిజన్ చేయాలని, అసెంబ్లీ నియోజక వర్గాన్ని ఏర్పాటు చేయాలని బిజెపి మండల పార్టీ తరఫున మండల తాసిల్దార్ రవికుమార్ కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వట్టిపల్లి శ్రీనివాస్ , రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు బొట్టు అబ్బయ్య , జిల్లా అధికార ప్రతినిధి బొబ్బల ఇంద్రారెడ్డి , జిల్లా నాయకులు బొట్టు కృష్ణ , బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమారస్వామి ,జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి బండారు సత్యనారాయణ , మండల ప్రధాన కార్యదర్శి తవిటి రామిరెడ్డి, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు శ్రీహరి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు ఆంబోజు ఆంజనేయులు, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి లోడి మహేష్ గౌడ్, మండల కార్యదర్శి బూడిద నరసింహ, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు మేడిసాగర్, బూత్ అధ్యక్షులు వెంకటయ్య, చంద్రా రెడ్డి ,విజయ్, సూర్య, సాయి, రాఘవేందర్ రెడ్డి, కల్వల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన

**-పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**-కూసుమంచిలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ**



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:

తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లాలో ఆదివారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు కూసుమంచి మండలం పాలేరులో డ్రెయినేజీల నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేస్తారని పేర్కొన్నారు. అనంతరం జుజ్జుల్ రావు పేటలో,తురకగూడెం నుంచి కిష్టాపురం వరకు, తురకగూడెం నుంచి చింతల తండా గ్రామాల వరకు సీసీ రోడ్ల నిర్మాణ పనులకు కూడా మంత్రి పొంగులేటి శంకుస్థాపన చేస్తారని తెలిపారు. కూసుమంచి క్యాంప్ కార్యాలయంలో చెక్కుల పంపిణీ కార్యక్రమం ఉందని,మధ్యాహ్నం 12:30 గంటలకు కూసుమంచి లోని క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేస్తారని తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. మధ్యాహ్నం 2 గంటలకు ఖమ్మంలోని ఎస్ఆర్ గార్డెన్స్ లో జరిగే సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ కేంద్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ రాయల చంద్రశేఖర్ సంస్మరణ సభ కు , ఎస్ ఆర్ కన్వెన్షన్ లో జరిగే శేషు కుమార్ సంవత్సరీకానికి మంత్రి హాజరవుతారని తెలిపారు. అదేవిధంగా సాయంత్రం 5:30 గంటలకు చింతకాని మండలం జగన్నాథపురంలో కోలేటి సూర్య ప్రకాష్ రావు కుటుంబాన్ని పరామర్శిస్తారని తెలిపారు. సాయంత్రం 6:30 గంటలకు ఖమ్మంలోని వరంగల్ క్రాస్ రోడ్ వద్ద ఖలీల్ తల్లి చనిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదారుస్తారని తెలిపారు. మంత్రి పాల్గొనే ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, పొంగులేటి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన కొదుమూరి మల్లికార్జునరావు

**-ఆహ్వానించిన వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రామదాస్ నాయక్**



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :

హైదరాబాద్ న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ నివాస గృహంలో మండల టిఆర్ఎస్ నాయకుడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడు కొదుమూరి మల్లికార్జునరావు ని పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర డాల్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కొదుమూరి శ్రీనివాసరావు, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ సెక్రటరీ కొదుమూరి. దయాకర్ రావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జనరల్ సెక్రటరీ, జిల్లా ఆర్యవైశ్య రాజకీయ కమిటీ చైర్మన్ కొదుమూరి కోటేశ్వరరావు, కొత్తగూడెం మాజీ వాట్ కౌన్సిలర్ కొలిపాక రాజేంద్రప్రసాద్,తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు(ఎం)మండల బిజెపి కార్యవర్గ సమావేశం మండల పార్టీ అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్ ఆధ్వర్యంలో



తరంగాలు ,ఆలేరు ఆర్సీ:
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ ఆధ్వర్యంలో మండల కార్యవర్గ సమావేశం శనివారం రోజు ఉదయం 10:30 కు వైబీఆర్ గార్డెన్ లో నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వట్టిపల్లి శ్రీనివాస్ హాజరు కావడం జరిగింది.ఈ సమావేశంలో మండలంలో ఉన్న పలు సమస్యల గురించి చర్చించడం జరిగింది. పలు తీర్మానాలు ఆమోదించడం జరిగింది. ముఖ్యంగా అసంపూర్తిగా ఉన్న బునాది గాని కాలువ తక్షణమే పూర్తి చేయాలి. రైతాంగానికి సాగునీరు అందించాలి.నవాబుపేట రిజర్వాయర్ ద్వారా తక్షణమే సాగునీరు అందించాలి. సారగండ్లగూడెం, మోదుగుబావి గూడెం బిటి రోడ్డు నిర్మించాలి వాగుల పైన వంతెనలు నిర్మించాలని పలు తీర్మాలను ఆమోదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు బొట్టు అబ్బయ్య ,జిల్లా అధికార ప్రతినిధి బొబ్బల ఇంద్రా రెడ్డి , కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి బండారు సత్యనారాయణ , జిల్లా నాయకులు బొట్టు కృష్ణ , బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమారస్వామి , మండల ప్రధాన కార్యదర్శి తవిటి రాంరెడ్డి , మండల ఉపాధ్యక్షులు చంద్రా రెడ్డి , బండ సోమయ్య, మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు శ్రీహరి, కిసాన్ మోర్చా అధ్యక్షులు ఆంబోజు ఆంజనేయులు, ఎస్సీ మోర్చా అధ్యక్షులు మేడి సాగర్ , మండల కార్యదర్శి బూడిద నరసింహ, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి మహేష్ గౌడ్, ఎస్సీ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి మధు,సోషల్ మీడియా మండల కన్వీనర్ సాయి, భూతు అధ్యక్షులు లోడి వెంకటయ్య, విజయ్,మహేష్,గణేష్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, కల్వల వెంకటేష్,కృష్ణమూర్తి, భాస్కర్ రెడ్డి,సూర్య తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ రథాన్ని ప్రారంభించిన బీజేపీ మాజీ అధ్యక్షులు శ్యామ్ సుందర్ రావు




తరంగాలు ,ఆలేరు ఆర్సీ :
యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని భువనగిరి పట్టణంలో 13వ వార్డు కౌన్సిలర్ జనగాం కవిత నరసింహా చారి తన సొంత నిధులతో వారి కూతురు కీర్తిశేషులు జనగాం భావన జ్ఞాపకార్ధంగా ఏర్పాటు చేసిన వైకుంఠ రథంను ప్రారంభించిన బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్ రావు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కీర్తిశేషులు జనగాం భావన ఆత్మకు శాంతి కలగాలని కోరుకున్నారు. మూడు సంవత్సరాలు ఎంతో తపన పడి సేవ చేసిన జనగాం కవిత నరసింహచారి దంపతులకు ఉత్తమ తల్లిదండ్రులుగా గ్రహించాలని వారు పేర్కొన్నారు. ఎంత సేవ చేసిన ఫలితం దక్కలేదు కూతుర్ని కాపాడుకునే తపన కళ్ళారా చూశాను అన్నారు. ఈ వైకుంఠ రతంలో భువనగిరి మున్సిపల్ మండల పరిధిలోని ప్రజల అవసరం నిమిత్తం ఏర్పాటు చేసినట్లు కౌన్సిలర్ జనగాం కవిత కోరారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ మాయ దశరథ, మాజీ మున్సిపల్ చైర్మన్ సుర్వి లావణ్య, కాంగ్రెస్ నాయకులు తంగళ్ళపల్లి రవికుమార్, బిజెపి మాజీ పట్టణ అధ్యక్షుడు ఉమా శంకర్, భువనగిరి వడ్రంగి విశ్వబ్రాహ్మణ మను మయ సంఘం కుటుంబ సభ్యులు, జనగాం కవిత నరసింహా చారి కుటుంబ సభ్యులు, బిజెపి నాయకులు బంధుమిత్రులు మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

## హైకోర్టు న్యాయమూర్తులను మర్యాదపూర్వకంగా కలిసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య





తరంగాలు ,ఆలేరు ఆర్సీ :
తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ ఇ,వి, వేణుగోపాల్ ని, జస్టిస్ కే సుజనాని శనివారం రోజు ఉదయం ప్రెసిడెన్షియల్ సూట్స్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య. మర్యాదపూర్వకంగా కలిశారు. యాదగిరిగుట్టలో నూతనంగా ఏర్పాటు చేసిన జూనియర్ సివిల్ ,మొదటి తరగతి జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ ,కోర్టు ప్రారంభోత్సవనికి ముఖ్యఅతిథిగా విచ్చేసినసందర్భంగా వారికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి సన్మానించారు. అనంతరం యాదగిరిగుట్ట పట్టణంలో ఏర్పాటు చేసిన కోర్టును ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, మండల,పట్టణ నాయకులు,కార్యకర్తలు, అధికారులు తదితరులు ఉన్నారు.

## ఫార్మసీ విభాగంలో లలితకు డాక్టరేట్



తరంగాలు /సంగెం
పట్టుదల ఉంటే సాధించనిది లేదని నర్సంపేట గ్రామానికి చెందిన ఆరోగ్య స్వామి, ఉషారాణి దంపతుల రెండవ కుమార్తె లలిత ఫార్మసీలో డాక్టరేట్ అందుకొని నిరూపించింది. వివరాల్లోకెళితే హిమాయత్ నగర్ గ్రామంలోని చైతన్య డ్రీమ్డ్ యూనివర్సిటీలో ఫార్మసి విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న లలిత రేవుడి రాజస్థాన్ రాష్ట్రంలోని కోట ప్రాంతంలోని కెరీర్ పాయింట్ యూనివర్సిటీలోని ఫార్మసీ విభాగంలో డెవలప్మెంట్ అండ్ వాలిడేషన్ ఆఫ్ లిక్విడ్ క్రోమో ప్రోమోటో గ్రాఫిక్ మెథడ్ ఫర్ క్వాంటిటీ ఎస్టిమేషన్ ఆఫ్ యాంటీ హైపర్టెన్సిస్ ఏజెంట్స్ ఇన్ డియర్ ఫార్మ సూటికల్ డోసేజ్ ఫార్మ్ అనే అంశంపై ప్రొఫెసర్ లక్ష్మి సురేఖ పర్యవేక్షణలో పరిశోధన చేసి డాక్టర్ అందుకున్నారు. ఈ కార్యక్రమానికి కెరీర్ పాయింట్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ ఎంకే గుప్తా ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడుతూ విద్యను అభ్యసించుకుంటా పరిశోధనలు చేసి డాక్టరేట్ అందుకోవడం హర్షణీయ మన్నారు. విద్యాభ్యాసంలోనే పరిశోధనలు చేసి భవిష్యత్తుకు మంచి పునాదులు నిర్మించుకున్న లలితను సభాముఖంగా అభినందించారు. అదేవిధంగా ఈ యూనివర్సిటీలో డాక్టరేట్ తీసుకున్న విద్యార్థులకు భవిష్యత్తులో ఎన్నో అవకాశాలు ఉంటాయని, వారు మంచి స్థితికి ఎదుగుతారని అభినందించారు. అనంతరం యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ ఎంకే గుప్త డాక్టరేట్ ను ఆమెకు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులతో పాటు డాక్టరేట్ అందుకున్న లలిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట శ్రీ గౌతమి హై స్కూల్ లో ఘనంగా రైన్ డే వేడుకలు



తరంగాలు ,ఆలేరు ఆర్సీ :
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని శ్రీ గౌతమ్ హై స్కూల్ శనివారం రోజున పాఠశాల కరస్పాండెంట్ మిర్యాల దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా రైన్ డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షం మరియు పర్యావరణ ప్రాముఖ్యతను చెట్లు పెంచడం లాంటి కార్యక్రమాల వల్ల వర్షం యొక్క ప్రభావం ఏ విధంగా ఉంటుందో వర్షంతో మన జీవవైవిద్యానికి ఉన్న సంబంధాన్ని పిల్లలు అవగాహన కల్పించారు. చెట్లను పెంచాలని పర్యావరణాన్ని కాపాడుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వరద ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండండి

### - ఎంపీఓ వెంకటేశ్వరరావు



పినపాక/తరంగాలు
గోదావరి వరద మూడో ప్రమాద హెచ్చరికకు చేరువుగా ఉండడంతో వరద ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారులకు సహకరించాలని పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు సూచించారు. శనివారం టీ కొత్తగూడెం, సింగిరెడ్డిపల్లి, జానంపేట ,రాయి గూడెం, ఎల్జిరెడ్డిపల్లి గ్రామాలలో ఆయన పర్యటించారు. గ్రామస్తులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. యువత స్వచ్ఛంద సంస్థ సభ్యులు సహకారం అందించాలని కోరారు. ఎటువంటి ప్రమాదాలు జరగకుండా అధికారులందరూ అప్రమత్తంగా ఉన్నట్లు తెలియజేశారు. పునరావాస కేంద్రాలకు లోతట్టు ప్రాంతాల ప్రజలు వచ్చి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక బడ్జెట్ ను నిరసిస్తూ సిఎం దిష్టిబొమ్మ దగ్ధం






తరంగాలు/తొర్రూర్
రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా వ్యతిరేక బడ్జెట్ ను నిరసిస్తూ ఈరోజు తొర్రూరు పట్టణంలో స్థానిక అన్నారం X రోడ్డు వద్ద బీజేపీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది.ఈకార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ప్రధాని నరేంద్ర మోడీ గారు ఎలాంటి వివక్ష లేకుండా ఈ పదేళ్లలో పది లక్షల కోట్ల రూపాయలు ఇచ్చి పూర్తి సహాయ సహకారాలు అందిస్తుంటే ఈరోజు కాంగ్రెస్ పార్టీ నాయకులు మోడీ గారి చిత్ర పటాన్ని దగ్దం చేయడం సిగ్గు చేటని, భారత్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తూ విశ్వ గురువు స్థానంలో నిలిపి,నూట నలభై కోట్ల మంది ప్రజల మద్దతుతో ముచ్చటగా మూడోసారి మోడీ గారు ప్రధాని కావడంతో ఓర్వలేని దుర్మార్గ కాంగ్రెస్ పార్టీ నేతలు విష ప్రచారం చేయడం జరుగుతుందని, ఎవరెన్ని కుట్రలు పన్నినా తెలంగాణ ప్రజలు బీజేపీ పట్ల, మోడీ గారి నాయకత్వం పట్ల పూర్తి విశ్వాసంతో ఉన్నారు అని తెలిపారు.రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజల దృష్టిని మరల్చేందుకు కుయుక్తులకు పాల్పడుతోంది అని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం పెట్టిన బడ్జెట్ లో పాలకుర్తి నియోజకవర్గాన్ని పూర్తిగా విస్మరించి నయా పైసా కూడా ఇవ్వలేదు అని, దీనికి నైతిక బాధ్యత వహిస్తూ పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి గారు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి ప్రజలతో కలిసి బీజేపీ నిరంతరం పోరాటం చేస్తుంది అని తెలిపారు.ఈకార్యక్రమంలో బీజేపీ,బీజేవైఎం నాయకులు పల్లె కుమార్,రంగు రాములు, బొచ్చు సురేష్,పైండ్ల రాజేష్, గడల శేఖర్,గట్టు రాంబాబు, గట్ల భరత్, ఆర్.రాజకుమార్,కాగు నవీన్, జలగం రవి, గంధం రాజు, పప్పుశెట్టి సంతోష్, నడిగడ్డ సందీప్, కుమ్మరికుంట్ల శివ,నూకల నవీన్, శ్రీనాథ్,ఎస్.రాజేంధర్, భాస్కరా చారి, సంతోష్, భాస్కర్ నాయక్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## శేషయ్య మృతికి నివాళులర్పించిన జర్నలిస్టు సంఘం నాయకుడు ఆకుతోట



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :
కొనిజర్ల మండలం తనికెళ్ళ గ్రామానికి చెందిన కామ్రేడ్ బానోతు శేషయ్య శనివారం అనారోగ్యంతో మరణించారు. ఈ బాధాకరమైన విషయంలో ఖమ్మం జిల్లాజర్నలిస్టు సంఘం నాయకుడు ఆకుతోట ఆదినారాయణ శేషయ్య భౌతికకాయానికి పూలదండ వేసి నివాళులర్పించి కుటుంబాన్ని ఓదార్చారు.పార్థివ దేహంపై ఎర్రజండా కప్పి సంతాపం వ్యక్తం చేశారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కిరణ్ గౌడ్



తరంగాలు ,ఆలేరు ఆర్సీ :
యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామానికి చెందిన కుంభం ఇస్తారి మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సూదగాని కిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో కుంభం లింగమయ్యకు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు జింకల ఎల్లేష్ యాదవ్ శనివారం అందజేశారు. ఈ సందర్భంగా జింకల ఎల్లేష్ యాదవ్ మాట్లాడుతూ గ్రామంలో సుదగాని కిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో కుంభం మల్లయ్య, దేశ బోయిన ప్రశాంత్, కుంభం సత్తయ్య ,కుంభం సాయిలు, బూరుగు బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఆత్మహత్య చేసుకున్న పంచాయతీ సెక్రెటరీ

**-తొర్రూర్ పోలీస్ స్టేషన్ (ఎస్ హెచ్ ఓ) కూచిపూడి జగదీష్**





తరంగాలు/తొర్రూర్
ఆర్థిక ఇబ్బందులు తాళలేక జీవితంపై విరక్తితో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలో జరిగింది. తొర్రూరు పట్టణానికి చెందిన పేర్ల వెంకన్న తండ్రి పేరు చిన్న బిక్షం 32 సంవత్సరాలు వయస్సు దంతాలపల్లి మండలం లక్ష్మీపురం గ్రామంలో పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహిస్తూ గత సంవత్సరం నర నుండి ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతూ తనతో పని చేసే వాళ్లందరికీ పర్మనెంట్ అయి వెంకన్నకు ఉద్యోగం పర్మినెంట్ కాలేదని బాధతో ముభావంగా ఉంటూ ఈరోజు 27 /7 2024 నాడు ఉదయం 11:30 గంటలకు తన ఇంటి నుండి బయలుదేరి వెళ్లి కంటాయిపాలెం రోడ్డులో గల వ్యవసాయ బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. అని మృతుని భార్య పేర్ల లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని తొర్రూర్ ఎస్సై కూచిపూడి జగదీష్ తెలిపారు.

# బిజెపి కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం

**-కర్ర ప్రవీణ్ అధ్యక్షతన**






తరంగాలు ,ఆలేరు ఆర్సీ :
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలోని మయూరి హెూటల్ లో బిజెపి పట్టణ అధ్యక్షుడు కర్ర ప్రవీణ్ అధ్యక్షతన విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పడాల శ్రీనివాస్ హాజరు కావడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 8 నెలలు అయినా ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకపోగా ఎమ్మెల్యేలను కొనుగోలులో ఉన్నటువంటి శ్రద్ధ ప్రజా పాలనలో లేకపోవడం శోచనీయం అది తక్కువ కాలంలో ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొంటున్నటువంటి ప్రభుత్వం ఏదైనా ఉందన్నది ఉంది అంటే అది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే దాంతోపాటు వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో ఎలా సన్నద్ధం కావాలనే విషయం పైన కార్యకర్తలకు దిశానిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ యాదగిరిగుట్ట మండలలోని వివిధ శ్రేణులు పాల్గొన్నాయి.

# జర్నలిస్ట్ రంగంలో ప్రతిభ కనబరిచినందుకు నారిశక్తి అవార్డు

**-శుభాకాంక్షలు తెలిపిన టీజేయూ జిల్లా అధ్యక్షుడు షానూర్ బాబా**
**-ఆత్మకూరు(ఎం)మండల టీజేయూ కమిటీ**




తరంగాలు ,ఆలేరు ఆర్సీ :
స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు జర్నలిస్టు రంగంలో ప్రతిభ కనబరిచినందుకు నారి శక్తి అవార్డు అందుకున్న మోటకొండూర్ మండలానికి చెందిన తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ మహిళా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి, కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ కంది చంద్రకళ రెడ్డికి హార్దిక శుభాకాంక్షలు తెలిపిన జిల్లా తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ అధ్యక్షుడు ఎండీ షానూర్ బాబా.వారు మాట్లాడుతూ మరెన్నో ఇలాంటి అవార్డులను సొంతం చేసుకోవాలని భవిష్యత్తులో మంచి కార్యక్రమాలు చేపట్టాలని కోరుకుంటున్నామని అన్నారు.అవార్డు అందుకున్న సందర్భంగా చంద్రకళ రెడ్డికి ఆత్మకూరు (ఎం)మండలం తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ గౌరవ అధ్యక్షులు నోముల రవిందర్ రెడ్డి, అధ్యక్షులు గడ్డం నాగరాజు, ప్రధాన కార్యదర్శి గుర్రం మల్లేష్ నేత, కార్యవర్గ సభ్యులు గుర్రం సురేష్ నేత, పొన్నగానీ సత్తిష్ గౌడ్,దంతూరీ సుమలత శ్రీశైలం గౌడ్ తదితరులు తెల్పిన వారిలో ఉన్నారు.

# కార్మిక చట్టాల సవరణ వ్యతిరేకంగా రాష్ట్ర సదస్సు

**-ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీరా వెంకట్**



తరంగాలు /హన్మకొండ ప్రతినిధి
శనివారం బాలసముద్రంలో తెలంగాణ అసంఘటిత కార్మిక సంఘాల సమాఖ్య కరపత్ర ఆవిష్కరణ జరిగింది.ఆగష్టు 4వ తారీకు వరంగల్ లో కార్మిక వర్గ హక్కులకై కార్మిక చట్టాల సవరణ వ్యతిరేకంగా రాష్ట్ర సదస్సు నిర్వహించబడుతుంది. ఇట్టి సదస్సును కార్మికులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా లబ్బాడి హక్కుల పోరాట సమితి (ఎల్ హెచ్ పి ఎస్) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీరా వెంకట్ పిలుపునిచ్చారు. సమాన పనికి సమాన వేతనం మోడీ ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలనీ ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో పని చేస్తున్నా ప్రతి కార్మికునికి కనీస వేతనం 25,000 రూ చెల్లించాలని అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు విధానాన్ని రద్దు చేసి ఇప్పుడు ఉన్న కార్మికులందరిని పర్మినెంట్ చేయాలి. ఆటో డ్రైవర్లకు ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేసి వాళ్ళని ఆదుకోవాలని ఇంకా మన దేశంలో 44 కోట్ల అసంఘాటీత కార్మికులు తెలంగాణ లో కోటి 50 లక్షల మంది కార్మికుల కోసం అసంఘాటీత రంగాన్ని సమగ్రమైన చట్టం తీసుకురావాలని ఆగష్టు 4వ తారీకు జరిగింది సదస్సును విజయవంతం చేయాలనీ కరపత్ర ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో దాసరి రమేష్, ఉమ,విజయ,జ్యోతి, మమత,సంధ్య,వినోద, నాగమణి,మమత,ఇందిర,శోభ తదితరులు పాల్గొన్నారు

# విన్ మోటర్ టీవీఎస్ షోరూంలో అపాచ్చి 160 సీసీ ప్రారంభోత్సవం




తరంగాలు /హన్మకొండ ప్రతినిధి
వరంగల్ ములుగు రోడ్ విన్ మోటార్ టీవీఎస్ షోరూం లో అపాచ్చి 160 సీసీ 2వి/4వి రెండు కొత్త మోడల్స్ బైకులను శనివారం షో రూమ్ యాజమాన్యం నూతన టెక్నాలజీతో మార్కెట్లోకి యువతను ఆకట్టుకునే విధంగా అపాచ్చి 160 సీసీ బైకును విన్ మోటర్ షోరూమ్ ఇన్చార్జ్ గండ్ర రఘుపతి రెడ్డి ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలాన్ని కనుగుణంగా రంగురంగులతో టీవీఎస్ కంపెనీ మార్కెట్లోకి అపాచీ 160 సీసీ నూతన మోడల్ తో మార్కెట్లోకి వెళ్లి చేయగా శనివారం టివి ఎస్ షోరూం నుండి ప్రారంభించడం జరిగిందని అన్నారు. నూతన అపాచీ బైక్ లో ఫ్రెంట్ టెలిస్కోపింగ్ సస్పెన్షన్, ఎల్ఈడి హెడ్ లాంప్స్, ఆల్ కంటైన సీడ్ తో పాటు, త్రీరైడ్ మొడ్,బ్లాజ్ ఆఫ్ బ్లాక్ రంగులతో మార్కెట్ లోకి అందుబాటులోఉందని అన్నారు. ఈ అపాచీ బైక్ పూర్తిగా యువతను ఆకట్టుకునే విధంగా రూపొందించడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో షోరూం జనరల్ మేనేజర్ నితిన్ అగర్వాల్, టీవీఎస్ క్రెడిట్ మేనేజర్ కైత శ్రీనివాస్ రెడ్డి, షోరూం సర్వీసు వర్క్ మేనేజర్ వెంకట్ అకౌంటెంట్ ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ప్రయివేటీకరణపై ఉద్యమం





**-సీఐటీయూ జాతీయ కోశాధికారి ఎం.సాయిబాబు**

తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :
బొగ్గు బ్లాక్ లను సింగరేణికి నేరుగా కేటాయించాలని, వేలంపాట ఆపాలని సీఐటీయూ జాతీయ కోశాధికారి ఎం.సాయిబాబు , రాష్ట్ర ఉపాధ్యక్షులు జె.వెంకటేశ్ డిమాండ్ చేశారు. సీపీఐ (ఎం) ఆధ్వర్యంలో నిర్వహించే సింగరేణి పరిరక్షణ యాత్రకు తమ సంఘం మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. సింగరేణి ప్రైవేటీకరణతో సంస్థ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని హెచ్చరించారు. ఖమ్మంలోని సుందరయ్య భవనంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు తుమ్మ విష్ణువర్ధన్ అధ్యక్షతన శనివారం నిర్వహించిన పీనంలో సాయిబాబు మాట్లాడారు. బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణపై గత నాలుగు సంవత్సరాలుగా సింగరేణిలో నిరసన జరుగుతూనే ఉన్నా కేంద్రం పెడచెవిన పెడుతుందన్నారు . ఇప్పటికే కోయగూడెం, సత్తుపల్లి ఓసీపీ-3 వేలం పాటల్లో ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లాయన్నారు. ఇప్పుడు శ్రావణపల్లి, కేకే6 వంతు వచ్చిందని తెలిపారు. కోయగూడెం, సత్తుపల్లి ఓసీపీల వేలం పాటల సందర్భంలో కూడా కార్మిక సంఘాలు ఆందోళన చేస్తున్న కేంద్రం మొండి పట్టుదలతో వ్యవహరిస్తోందన్నారు. ఈ ప్రాజెక్టులు సింగరేణికి దక్కే విధంగా ఎంఎండీఆర్ చట్టంలోని ఆర్టికల్-17 ప్రకారం అవకాశం ఉందన్నారు. ఖనిజ సంపద ఉన్న ప్రాంతంలో ప్రభుత్వరంగ సంస్థలు వాటిని వెలికితీసేందుకు ఆసక్తి చూపితే కొన్ని రాయితీలతో వాటిని అప్పగించాలని ఆర్టికల్-17 చెబుతున్నా ఈ అంశాన్ని కేంద్రం పట్టించుకోవడం లేదన్నారు. కిషన్ రెడ్డి కేంద్ర గనుల శాఖ మంత్రిగా ఉండడం వల్ల సింగరేణిని కాపాడుకోవడం సులభమని అందరూ భావిస్తారని అన్నారు. రాష్ట్రంలో ఎనిమిది మంది బీజేపీ ఎంపీలున్నారని చెప్పారు. వారంతా ప్రజల ఆశలను అడియాశలు చేశారని విమర్శించారు. మోడీని మోయడానికే ఉన్నారు తప్ప ఓట్లేసిన ప్రజల ప్రయోజనాలను కాపాడటం లేదన్నారు. సింగరేణిని ప్రయివేటీకరించబోమంటూ కిషన్ రెడ్డి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని చెప్పారు. కేంద్రానికి 49 శాతం, రాష్ట్ర ప్రభుత్వానికి 51 శాతం వాటా ఉందన్నారు. కానీ కేంద్రం ఏకపక్షంగా సింగరేణికి బొగ్గు బ్లాకులను కేటాయించకుండా ప్రయివేటు వారికి అప్పగించేందుకు వేలం పాటను నిర్వహిస్తున్నదని వివరించారు. దాని వల్ల సింగరేణి నష్టాలబాట పడుతుందనీ, ఉద్యోగులకు జీతాలివ్వలేని పరిస్థితి దాపురిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటా అలాగే ఉన్నా సింగరేణి సంస్థ మూతపడుతుందని వివరించారు. ఆ సంస్థ నడవాలంటే ప్రయివేటు సంస్థలకు అప్పగించాలంటూ ప్రభుత్వాలు నిర్ణయం తీసుకుంటాయని అన్నారు. సింగరేణి ప్రయివేటుపరం అవుతుందనీ, కార్మికులు రోడ్డున పడతారని ఆందోళన వ్యక్తం చేశారు. పోరాట చరిత్ర ఉన్న తెలంగాణ ప్రజలు, కార్మికులు కన్నెర్రజేసి సింగరేణిని కాపాడుకోవాలని కోరారు. శ్రావణపల్లి బొగ్గుబ్లాకును సింగరేణికి కేటాయించాలంటూ సీఎం రేవంత్రెడ్డి కేంద్రాన్ని కోరుతున్నారని చెప్పారు. ఇంకోవైపు వేలంపాటలో రాష్ట్ర ప్రభుత్వం పాల్గొంటున్నదనీ, సాక్షాత్తూ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క హాజరయ్యారని గుర్తు చేశారు. ఇంతకంటే అన్యాయం మరొకటి లేదన్నారు. ఈ వేలంపాటను రద్దు చేయాలనీ, శ్రావణపల్లి బొగ్గుబ్లాకును సింగరేణికే కేటాయించాలంటూ కేంద్రం వద్దకు అఖిలపక్షాన్ని తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. కేంద్రంపై మరింత ఒత్తిడి పెంచేందుకు అసెంబ్లీలో తీర్మానం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి కల్యాణం వెంకటేశ్వరావు జిల్లా నాయకులు ఎర్ర శ్రీకాంత్, సిహెచ్ విఠల్ ,పి మోహన్ రావు ,తిరుమల చారి,పి.రమ్య, జిల్లా ఉపేందర్,బండారు యాకయ్య,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగ అభివృద్ధిని విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

**-విద్యార్థి ఉద్యమాలను ఉధృతం చేస్తాం**
**-పి డి ఎస్ యు యూనివర్సిటీల జాతీయ కన్వీనర్ ఎస్. నాగేశ్వరరావు**



తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ లో విద్య రంగానికి సరిపడా నిధులు కేటాయించకుండా విద్యారంగా అభివృద్ధిని రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని, విద్య రంగాన్ని పరిరక్షించుకోవడానికి విద్యార్థులు పెద్ద ఎత్తున ఉద్యమాలకు సిద్ధం కావాలని పి డి ఎస్ యు యూనివర్సిటీల జాతీయ కన్వీనర్ ఎస్. నాగేశ్వర్ రావు విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. శనివారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని సిపిఐ ఎం.ఎల్ మాస్ లైన్ ఆఫీసులోనీ రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో పి డి ఎస్ యు తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు పి.రామకృష్ణ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి విచ్చేసిన ఎస్.నాగేశ్వర్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాలుగా విధ్వంసానికి గురైన విద్యారంగాన్ని గాడిలో పెట్టి పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ నేతృత్వంలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి అరకొరగా 7.3శాతం నిధులు కేటాయించడం విద్యారంగాన్ని విస్మరించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రం లోని విద్యాసంస్థలు, విశ్వవిద్యాలయలలో విద్యా ప్రమాణాలు దెబ్బతిని పూర్తి సంక్షోభంలో కూరుకుపోయిందనీ అన్నారు. విద్యారంగానికి కేటాయించిన నిధులు విద్యాసంస్థల నిర్వహణకు, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది జీతభత్యాలకు మాత్రమే సరిపోతాయి తప్ప విద్యారంగ నాణ్యత ప్రమాణాలు, పరిశోధనల అభివృద్ధికి ఏమాత్రం సరిపోవని అన్నారు. గత మూడు సంవత్సరాలుగా విద్యార్థుల పెండింగ్ స్కాలర్షిప్,ఫీజు రీయింబర్స్మెంట్,మెస్,కాస్మోటిక్ చార్జీలు తక్షణమే విడుదల చేయాలని, స్టూడెంట్ మేనేజ్మెంట్ హాస్టల్స్ కు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ రెసిడెన్షియల్స్ కు స్వంత భవనాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యలకు నిలయాలుగా మారిన ప్రభుత్వ యూనివర్సిటీలు, కళాశాలలు, సంక్షేమ హాస్టల్స్, గురుకులాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతగా ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. లేనియెడల విద్యార్థి పోరాటాలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్. ఆజాద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహా రావు, కాంపాటి పృద్వి, సహాయ కార్యదర్శి ప్రవీణ్, కోశాధికారి సురేష్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకటేష్, సుమంత్,గణేష్, అనిల్,నరేందర్, సతీష్,తిరుపతి,రాకేష్,పవిత్ర తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే చల్లా పరామర్శ



తరంగాలు /సంగెం

సంగెం మండలం మొండ్రాయి గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన కొనకటి రామక్క,వడ్డె మొగిలి పార్థివ దేహాలను సందర్శించి పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా తిమ్మాపూర్ గ్రామంలో ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందిన వడ్డేపల్లి మనోజ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మనోజ్ చిత్రపటానికి నివాళులు అర్పించారు.అనంతరం అతని మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారు మాజీ జెడ్పిటిసి గుడా సుదర్శన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు సారంగపాణి, బుక్క మల్లయ్య, బిఆర్ఎస్ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ హాస్టల్లో సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలి





తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

శనివారం కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కే వి పి ఎస్) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్ బాలుర,బాలికల, ఎస్ఎంఎస్ హాస్టల్ సమస్యలపై నిర్వహించన సర్వేలో ప్రభుత్వ హాస్టల్లో మౌలిక వసతులు లేక విద్యార్థినీ విద్యార్థుల సమస్యలని పరిష్కారం చేయాలి అని కే వి పి ఎస్ డిమాండ్ చేసింది.హనుమకొండ ఎస్టి బాలికల హాస్టల్,గిరిజన హాస్టల్ ఎస్ఎంఎస్ హాస్టల్లో రెండు బృందాలుగా ఏర్పడి సర్వేలు నిర్వహించారు వచ్చిన సమస్యలపై కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి మందసంపత్ మాట్లాడుతూ... గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకి హాస్టల్లో పిల్లలు ఉంటున్న గదులకి వెంటిలేషన్ సరిగ్గా లేకపోవడం దోమలు, ఈగలు,బాత్రూమ్స్,డోర్ లేకపోవడం వందుతున్న... భోజనంలో సరి అయిన పోషక పదార్థాలు లేక నాణ్యమైన భోజనాన్ని అందించలేక వార్డెన్స్ ..మౌలిక సదుపాయాలని కూడా కల్పించలేక అనేక రకాలుగా ఇబ్బందులకు గురవుతున్నారని ప్రత్యేకంగా కేవీపీస్ సర్వే బృందాలకి విద్యార్థి విద్యార్థులు తెలియజేయడం జరిగింది కొన్ని హాస్టల్లో సొంత భవనాలు లేక కనీసం బాత్రూమ్ సౌకర్యం లేక విద్యార్థులు వేరే ఆల్టర్నేట్ బైర్ భూమికి వెళ్లాల్సిన అవసరం వస్తుందని..ఇబ్బందులు కూడా ఉన్నాయని చెప్పడం జరిగింది వెంటనే ఈ యొక్క సమస్యల్ని పరిష్కారం చేయడం కోసం అధికారులు చర్యలు తీసుకోవాలని సరియైన భవనాలలో వర్షం ముప్పుకు గురికాకుండా సానిటేషన్ సమస్యలు లేకుండా వైద్య సౌకర్యాలు అందించడం కోసం ప్రయత్నాలు చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు లేనిపక్షంలో కలెక్టర్ల వినతి పత్రాలతో పాటు ఆందోళనలతో పోరాటాలని రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థిని విద్యార్థుల ను సమీకరించి హాస్టల్ లో సరైన విద్యని, మౌలిక, సదుపాయాలు కోసమై పోరాటాలని ఉధృతం చేస్తామని డిమాండ్ చేశారు ఈ యొక్క సర్వే కార్యక్రమాలలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్, జిల్లా నాయకులు శీలం శ్రీనివాస్ దేవర సంపత్,తుపాకుల సుధాకర్,శీలం జోష్న,విజయ, సుకర్ణ,శాంతి,సుజాత, తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలాయపాలెం గురుకులంలో ఇంటర్మీడియాట్ స్పాట్ అడ్మిషన్ కౌన్సెలింగ్

**-పాల్గొన్న రీజనల్ కో ఆర్డినేటర్ ప్రత్యూష**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**

మహబూబాబాద్ రీజియన్ కు సంబంధించిన తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల యందు (బాలురు) 174 ఎంపీసీ, బైపీసీ గ్రూపులలో ఖాళీలకు గాను తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల తిరుమలాయపాలెంలో స్పాట్ అడ్మిషన్ కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది.ఈ కౌన్సిలింగ్లో 117 మంది విద్యార్థులు ఎంపీసీ, బైపీసీ కి అప్లై చేసుకోవడం జరిగింది.వీరిలో 103 మంది విద్యార్థులకు వివిధ కళాశాలలో ఎంపీసీ, బైపీసీ గ్రూపు లలో సీట్లు కేటాయించడం జరిగినది. ఇంటర్మీడియట్ స్పాట్ అడ్మిషన్ కౌన్సిలింగ్ ను ఖమ్మం, మహబూబాబాద్ రీజనల్ కోఆర్డినేటర్ ప్రత్యూష అధ్యక్షతన వివిధ కళాశాలల ప్రిన్సిపల్స్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.స్పాట్ అడ్మిషన్ కౌన్సిలింగ్ కన్వీనర్ ప్రిన్సిపాల్ గా కే వెంకటేశ్వర్లు, కో కన్వీనర్ గా తిరుమలాయపాలెం గురుకుల పాఠశాల/కళాశాల ప్రిన్సిపల్ పి. సత్య ప్రసాద్ రాజు,కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బోస్ తదితర ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## మహా జన సభలో పాల్గొన్న మార్నేని



తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

తెలంగాణ డిస్టిక్ట్ కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హన్మకొండ లోని డిసిసిబి సెంట్రల్ బ్యాంక్ కార్యాలయంలో నిర్వహించిన మొదటి మహా జన సభలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నెనీ రవీందర్ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ....ఆఫీసర్స్ అసోసియేషన్ మొదటి మహా జన సభకు నన్ను ముఖ్య అతిథిగా ఆహ్వానించడం ఆనందంగా ఉంది.కో- ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఆఫీసర్స్ సేవలు మాకు ఎంతో సంతృప్తిని కల్గిస్తున్నాయి.బ్యాంక్ ఉద్యోగస్తుల సమస్యలు నేరుగా నా దృష్టికి తీస్కొని రావొచ్చు,పాలక వర్గం తో కలిసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా...సీపీఓ (కామన్ పూల్) వ్యవస్థను రద్దు చేయడానికి మావంతు కృషి చేయడం వల్ల మా బ్యాంక్ ఉద్యోగస్తులు ఆనందంగా ఉన్నారు.సీనియారిటీ ప్రకారం పదోన్నతులు కల్పిస్తాం.జిల్లా బ్యాంకుల అభివృద్ధికి మనం అందరం కలిసి కట్టుగా కృషి చేద్దాం...మా వంతు సహకారం మీ అసోసియేషన్ కి ఎల్లవేళలా ఉంటుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో టేస్కాబ్ వైస్ చైర్మన్ సత్తయ్య, డిసిసిబి మహబూబ్ నగర్ చైర్మన్ వెంకటయ్య, డిసిసిబి అదిలాబాద్ చైర్మన్ బోజా రెడ్డి, డిసిసిబి మెదక్ చైర్మన్ దేఎ0దర్ రెడ్డి,తెలంగాణ డిస్టిక్ట్ కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రియాజుద్దీన్,ప్రధాన కార్యదర్శి సర్వేశ్వరరావు,వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్,అసోసియేషన్ సభ్యులు ప్రభాకర్, ఉదయశ్రీ, కురువ నాయక్,అజయ్ రెడ్డి,చందర్ రావు, విశ్వేశ్వర్,స్రవంతి,కృష్ణ ప్రసాద్,శైలజ,అజయ్ వివిధ జిల్లాల కో ఆపరేటివ్ బ్యాంక్ జి ఎం, ఎ జి ఎం, డి జి ఎం లు తదితరులు పాల్గొన్నారు....

## అకాల మరణానికి గురైన దూడల నర్సింహ కుటుంబానికి 5 వేల ఆర్థిక సహాయం



తరంగాలు ,ఆలేరు ఆర్సీ :

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం గుండ్లపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి మున్సిపల్ సిబ్బంది దూడల నరసింహ శనివారం రోజు అకాల మరణానికి గురవడం చాలా బాధాకరమైన విషయం.వారు ఇక లేరనే విషయం మనసుని చాలా కలింపజేసింది. వారి కుటుంబాన్ని కలిసి వారిని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియచేసి 5000 రూపాయల ఆర్థిక సహాయం చేసిన కౌన్సిలర్ ముక్కెర్ల మల్లేష్ యాదవ్.వీరితోపాటు వీరి మిత్రులు పాల్గొన్నారు.

## ఘనంగా అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ

**-తెలంగాణ రాష్ట్ర జనరల్ బాడీ సమావేశం**




తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :

అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ తెలంగాణ రాష్ట్ర జనరల్ బాడీ సమావేశం ఖమ్మం పట్టణంలోని మినర్వ గ్రాండ్ బ్రాంకెట్ హాల్ నందు నిర్వహించబడింది. ఈ సమావేశాన్ని ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ జ్యోతి ప్రజ్వలన చేసి అయ్యప్ప పూజ నిర్వహించి సమావేశాన్ని ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పుల్లం రాజు మాట్లాడుతూ... నవంబర్ నెలలో శబరిమల తంత్రి స్వామి, మెయిల్ శాంతుల ద్వారా ఖమ్మం నగరంలో మహా పడిపూజ నిర్వహించనున్నట్లు తెలిపారు. మేయర్ నీరజ మాట్లాడుతూ... అయ్యప్ప పూజకు కావలసిన అన్ని ఏర్పాట్లకు నగరపాలక సంస్థల ద్వారా పూర్తి సహాయ సహకారాలు అందించనున్నట్లు తెలిపారు. ఏబీఏపీ జాతీయ అధ్యక్షులు అయ్యప్ప దాసు మాట్లాడుతూ... శబరిమల యాత్ర భక్తుల సహాయార్థం ఎరిమేలి నుంచి పంబ వెళ్లేదారిలో శివంకు దగ్గరలో నారాయణతోడు ప్రాంతంలో అన్నదాన మందిరం నిర్మాణం చేసి శబరిమల దేవాలయం తెరిచిన ప్రతిరోజు ఇక్కడ అన్నదానం నిర్వహించబడుతుందని తెలియజేస్తూ దీనికి తోడుగా 18 అడుగుల ఎత్తు అయ్యప్ప స్వామి విగ్రహం ప్రతిష్టించబడుతుందని నిత్యం ఇక్కడ మేల్ శాంతి ద్వారా పూజాక్రతవులు నిర్వహించబడ తాయని తెలిపారు. ఏబీఏపీ నూతన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా పుల్లం రాజు, కార్యదర్శిగా కర్క సిద్దు, కోశాధికారిగా మండా శ్రీనివాస్ లతోపాటు 21 మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికలకు ఎన్నికల అధికారిగా కె.అయ్యప్ప దాస్ (కేరళ), అబ్జర్వర్ గా సి.మనోహర్ (తమిళనాడు) వ్యవహరించారు. ఈ సందర్భంగా బెతి తిరుమలరావు మాట్లాడుతూ... గడిచిన రెండు సంవత్సరాలు పూర్తి సహాయ సహకారాలు అందించిన కార్యవర్గ సభ్యులకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశానికి రాష్ట్రంలోని అన్ని జిల్లాల అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, అధ్యక్ష, కార్యదర్శులు, కోశాధికారులు, భక్తులు, తదితరులు హాజరై పాలుపంచుకున్నారు.

## బీఆర్ఎస్ పార్టీ ఏమి చేప్పిందో ఏం చేసిందో అందరికీ తెలుసు

**-బిఆర్ఎస్ పార్టీపై మండిపడ్డ ఉపముఖ్యమంత్రి బట్టి**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**

హైదరాబాద్ అసెంబ్లీలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క బిఆర్ఎస్ పై మండిపడ్డారు.దళితుడిని ముఖ్యమంత్రి చేస్తామని చెప్పారు.. చేశారా? దళితులకు మూడెకరాల భూమి ఇస్తామని చెప్పారు.. ఇచ్చారా? ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పారు.. ఇచ్చారా?ప్రతి మండలంలో బాలురుకు, బాలికలకు ప్రత్యేకంగా రెండు నుంచి మూడు రెసిడెన్షియల్ స్కూల్స్ కడతామని చెప్పారు.. కట్టారా??ఆరు గ్యారంటీలకు గురించి చెప్పాల్సిన పనిలేదు. ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే అసెంబ్లీ ప్రాంగణానికి పిలిపించి ఇక్కడే పథకం మొదలు పెట్టాం.రాజీవ్ ఆరోగ్యశ్రీ మొత్తాన్ని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచాం.ప్రతి గ్యారంటీనీ అమలు చేసేందుకు తపిస్తున్న ప్రభుత్వం మాది.ప్రభుత్వంలోని ప్రతి మంత్రి ఉదయం నుంచి సాయంత్రం వరకూ వారివారి కార్యలయాల్లో సమీక్షలు నిర్వహిస్తూ.. పనిచేస్తున్నారు. మీలాగా సెక్రటేరియట్ మెహం చూడని నాయకత్వంలా మేము లేము. గ్యాస్ సిలండర్ ను రూ. 500కే అందిస్తున్నాం. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం.రాష్ట్రంలో ప్రతిపేదవాడికి ఇల్లు కట్టిస్తాం.శాసనసభలో బడ్జెట్ సమావేశాల సందర్భంగా..ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క భరోసా ఇచ్చారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# ప్రజాపాలనకు వస్తున్న ఆదరణ చూడలేక హరీష్ రావు మాటలు

## –ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



తరంగాలు ,ఆలేరు ఆర్సీ : అసెంబ్లీ లో హరిష్ రావు బడ్జెట్ పై ప్రజలను తప్పుద్రోవ పట్టించే సమయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆ మాటలను తిప్పికొట్టారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య అసెంబ్లీలో మాట్లాడుతూ పది సంవత్సరాలు మీరు అధికారంలో ఉండి చేసిన వాగ్ధానాలు మరిచిపోయి పరిపాలన చేసిన మీరు ప్రజాపాలన పై,మంత్రుల పై హరీష్ రావు మాట్లాడటం సిగ్గు చేటుగా ఉందన్నారు. హరీష్ రావు మాట్లాడిన మాటలు వెనక్కి తీసుకోవలన్నారు.మీరు దళితుడిని సీఎం ని చేస్తా అని చెప్పి చేయలేదన్నారు.డబుల్ బెడ్రూం ఇల్లు ఇస్తాఅనిచెప్పి ఇవ్వలేదన్నారు.రుణమాఫీ చేస్తామని చేయలేదన్నారు. మూడు ఎకరాల భూమి అని చెప్పి ఇవ్వలేదన్నారు.కానీ ఈ ప్రజాపాలనలో ఆరు గ్యారెంటీల అమలు చేయడం చూసి జీర్ణించుకోలేక తెలంగాణ రాష్ట్ర మహిళల,ప్రజల నుండి వస్తున్న ఆదరణను చూసి హరీష్ రావు మండుతున్నారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కళ్ళల్లో కళ్ళు పెట్టి చూడలేని ప్రతిపక్ష నాయకుడు ఎక్కడ పడుకున్నాడని ప్రశ్నించారు. గ్రామంలో రెవెన్యూ వ్యవస్థను గత ప్రభుత్వం ఆగం చేశారన్నారు.విఆర్ ఓ,విఆర్ ఏ వ్యవస్థను పూర్తిగా ఆగం చేసారని మండిపడ్డారు.ధరణి పేరుతో అనేక సమస్యలు తీసుకొనివచ్చారని తెలిపారు. చీల్చి చెండాడుతా అన్న మాజీ సీఎం ప్రతిపక్ష నాయకుడు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు.100సమస్యలతో ప్రజలు మా వద్దకు వస్తే అందులో సుమారు 90 సమస్యలు ధరణితో వచ్చిన సమస్యలెన్నారు. ప్రజాపాలన వచ్చిన తర్వాత రెవిన్యూ పరంగా ఉన్న సమస్యలను పరిష్కారం కోసం ఈ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రెవెన్యూ వ్యవస్థను ఆగం చేసిన మీరు ఈరోజు బడ్జెట్ గురించి మాట్లాడం ఏంటి అని ప్రశ్నించారు.

# ఫిర్యాదులపై వేగంగా స్పందించాలి

## –వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



తరంగాలు /హన్మకొండ ప్రతినిధి డయల్ 100 ద్వారా వచ్చే ఫిర్యాదులపై అధికారులు,సిబ్బంది వేగంగా స్పందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులు, సిబ్బందికి సూచించారు.వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న బ్లూకోల్ట్స్ , పెట్రో కార్ పోలీస్ అధికారులతో వరంగల్ పోలీస్ కమిషనర్ శనివారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ముందుగా బ్లూకోల్ట్స్ , పెట్రోకార్ పోలీస్ సిబ్బంది ప్రస్తుతం నిర్వహిస్తున్న విధులు తీరుతెన్నులపై అధికారులు వివరించడంతో పాటు ఫిర్యాదుదారులకు మరింత మెరుగైన సేవలందించేందుకుగాను తీసుకోవాల్సిన ముందుస్తు చర్యలపై అధికారులు సిబ్బంది సూచించారు. అనంతరం డయల్ 100 ఫిర్యాదులతో పాటు పెట్రోకార్ విధులు నిర్వహించే సమయంలో క్షేత్ర స్థాయిలో ఎదురౌవుతున్న సమస్యలను సిబ్బంది అధికారుల దృష్టికి తీసువెళ్ళారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ బ్లూకోల్ట్స్ సిబ్బంది సమయపాలన పాటిస్తూ, ఫిర్యాదులు వచ్చిన వెంటనే నిర్ధేశించిన సమయాల్లో గ్రామీణా, పట్టణ ప్రాంతాల్లో డయల్ 100 ఫిర్యాదులపై స్పందించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోకార్ సిబ్బంది కేవలం పెట్రోలింగ్ విధులే కాకుండా పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతలకు సంబంధించి ముందస్తు సమాచారాన్ని సేకరించాలని, అలాగే కేడీలను, రౌడీ షీటర్లను నిరంతరం తనీఖీ చేయాలని, ముఖ్యంగా పెట్రోకార్, బ్లూకోల్ట్స్ సిబ్బంది కొన్ని సందర్భాల్లో సమయస్ఫూర్తి విధులు నిర్వహించాల్సి వుంటుందని. అలాగే ప్రజలతో సున్నితంగా వ్యవహరిస్తూ పోలీస్ శాఖకు కిర్తీ ప్రతిష్టలు తీసుకరావాలని, నిజాయితీతో విధులు నిర్వహిస్తూ, ప్రతిభ కనబరిచిన సిబ్బందికి రివార్డులు వుంటాయని పోలీస్ కమిషనర్ తెలిపారు.ఈ సమావేశంలో అదనపు డిసిపి రవి, ఏసిపిలు తిరుమల్, నందిరాం నాయక్,నర్సయ్య,భీంశర్మ, పార్థసారధి, జనార్ధన్ రెడ్డితో పాటు, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డితో పాటు వివిధ శాఖలకు చెందిన ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు.

# జర్నలిస్టుల పై దాడులు చేస్తే సహించేది లేదు

## – సీఎం చంద్రబాబు & డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్



జర్నలిస్టులపై దాడులు, జర్నలిస్టులకు బెదిరింపు కాల్స్ రావడం పై చంద్రబాబు, పవన్ కళ్యాణ్ స్పందించారు జర్నలిస్టులపై ఎవరైనా దాడులు చేసిన బెదిరింపులకు పాల్పడిన కఠిన చర్యలు ఉంటాయని అది పాలక పక్షమైన, ప్రతిపక్షమైన తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని, ఇక నుంచి జర్నలిస్టులపై దాడులు చేసే వారికి శిక్షలు కఠినతరం చేస్తామని జర్నలిస్టు సంఘాలకు హామీ ఇచ్చిన సిఎం చంద్రబాబు,డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్.

# కేంద్ర బడ్జెట్ - 2024 మధ్యతరగతి ప్రజలకి,ఉద్యోగులకి ఊరట

## –సి ఎ తిప్పర్తి రాఘవరెడ్డి



తరంగాలు /హన్మకొండ ప్రతినిధి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబడిన కేంద్ర బడ్జెట్ – 2024 మధ్యతరగతి ప్రజలకి,ఉద్యోగులకి కొంత ఊరట గా ఉంటుంది. ముఖ్యంగా ఉద్యోగులకి ప్రామాణిక తగ్గింపు పెంచడం ద్వారా నాలుగు కోట్ల ఉద్యోగులకి మేలు జరుగుతుంది. కొత్త పన్ను విధానం లో టాక్స్ స్లాబ్ ని మార్పులు చేయడం ద్వారా ఉద్యోగులకి,చిన్న,మధ్యతరగతి వ్యాపారస్తులకు 17.500/– పన్ను ప్రయోజనం చేకూరుతుంది. ఆదాయ పన్ను కి సంబంధించిన నోటీసులు గతంలో పది సంవత్సరముల వారికి ఇచ్చేవారు, ఇప్పుడు ఆ వ్యవధిని 5 సంవత్సరములకు తగ్గించడం ద్వారా ఆదాయపన్ను శాఖ నుంచి వేధింపులు తగ్గుతాయి.విద్య కి సంబంధించిన బ్యాంకు అప్పుల మీద వరకు వడ్డీతో ఇవ్వడం ద్వారా పేద, మధ్యతరగతి విద్యార్థులకి ఎంతో ప్రయోజనం.ముద్ర రుణాలపై సంబంధించిన పరిమితిని పది లక్షల నుంచి ఇరవై లక్షలకి పెంచడం వల్ల చిన్న, మధ్యతరగతి వ్యాపారస్తులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.మహిళలకి ఆస్తుల రిజిస్ట్రేషన్ కి సంబంధించి స్టాంప్ డ్యూటీ తగ్గింపు ద్వారా మహిళలకి కూడా గుర్తింపు ఇచ్చే విధంగా ఉంది.ఆస్తి అమ్మకంపై అందుబాటులో ఉన్న ఇండెక్సేషన్ ప్రయోజనాన్ని తీసివేస్తున్నట్లు బడ్జెట్ 2024 ప్రకటించింది. దీని కారణంగా వారి ఆస్తిని విక్రయించే చాలా మంది వ్యక్తులు ఇప్పుడు వారి కొనుగోలు ధరను పెంచలేరు,వారి మూలధన లాభాలను తగ్గించుకోలేరు. ప్రకటనకు ముందు ఆస్తి విక్రయం ద్వారా ఉత్పన్నమయ్యే దీర్ఘకాలిక మూలధన లాభాలపై ఇండెక్సేషన్ ప్రయోజనంలో 20శాతం పన్ను విధించబడింది. ఇప్పుడు బడ్జెట్ పత్రాల ప్రకారం, ఇండెక్సేషన్ ప్రయోజనం లేకుండా కొత్త ఎల్ టి సి జి పన్ను రేటు 12.5శాతం ??ఆస్తి అమ్మకంపై మూలధన లాభాలకు వర్తిస్తుంది.అంతకుముందు, బంగారం,బంగారు ఆభరణాల అమ్మకాలపై దీర్ఘకాలిక మూలధన లాభాలను లెక్కించేటప్పుడు ద్రవ్యోల్బణానికి సూచిక అనుమతించబడింది. నోటిఫైడ్ కాస్ట్ ఇన్ఫ్లేషన్ ఇండెక్స్ ప్రకారం సముపార్జన ఖర్చును పెంచడం ద్వారా పన్ను విధించదగిన మూలధన లాభాలను తగ్గించడానికి ఇండెక్సేషన్ విక్రేతను అనుమతించింది. ఇంతకు ముందు మూడు సంవత్సరాల కంటే ఎక్కువ కాలం పాటు బంగారాన్ని కలిగి ఉంటే, దాని అమ్మకంపై మూలధన లాభాలు దీర్ఘకాలికంగా పరిగణించబడతాయి,20శాతం పన్నుకు లోబడి ఉంటాయి.ఇప్పుడు మీరు 24 నెలల హోల్డింగ్ వ్యవధి తర్వాత (36 నెలల ముందు) విక్రయించిన బంగారంపై దీర్ఘకాలిక మూలధన లాభాలపై ఫ్లాట్ 12.5శాతం ??పన్ను రేటును చెల్లించాల్సి ఉంటుంది

# జలశక్తి అభియాన్'ను పకడ్బందీగా అమలు చేయాలి

## –జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి / భూగర్భ జలాలను పెంచడమే లక్ష్యంగా చేపడుతున్న జలశక్తి అభియాన్ కార్యక్రమాన్ని 'క్యాచ్ ద రైన్, వేర్ ఇట్ ఫాల్స్, వెన్ ఇట్ ఫాల్స్'ను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. శనివారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశం మందిరంలో జలశక్తి అభియాన్ గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో క్యాచ్ థ రైన్ వెన్ ఇట్ ఫాల్స్ అంశం పై కేంద్రం ప్రభుత్వం మార్గదర్శకాల ప్రకారం తీసుకోవాల్సిన చర్యల పై సమావేశంలో చర్చించారు . ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ జల్ శక్తి అభియాన్ అనేది దేశంలో నీటి భద్రత మరియు నీటి సంరక్షణను నిర్ధారించే లక్ష్యంతో భారత ప్రభుత్వం యొక్క ప్రధాన కార్యక్రమం. నీటి సంరక్షణ ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించడం, నీటి సేకరణను ప్రోత్సహించడం మరియు నీటి నిల్వ మరియు పంపిణీ కోసం మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం ఈ కార్యక్రమం లక్ష్యం. జిల్లాలో ఉన్న నీటి వనరుల ట్యాంకుల సరిహద్దులో ఎలాంటి ఆక్రమణలు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాలలో సామూహిక ఇంకుడు గుంతలు నిర్మాణం, వ్యక్తిగత ఇంకుడు గుంతల నిర్మాణం, అటవీ పునరుద్ధరణ వంటివి చేపట్టాలని తెలిపారు. జిల్లాలో జిల్లా స్థాయి సమన్వయ కమిటీ ఏర్పాటు చేసి జలశక్తి అభియాన్ క్యాచ్ థ రైన్ క్యాంపెయిన్ చేపట్టాలి అన్నారు. వర్షపు నీరు వృధా కాకుండా తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలలో అవగాహన పెంచాలని, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ కార్యక్రమాలు అమలు చెయ్యాలని తెలిపారు. జల శక్తి అభియాన్ లో భాగంగా చెరువుల పునరుద్ధరణ, నీటి సంరక్షణ చర్యలు, వాటర్ షెడ్ల అభివృద్ధి, అడవుల పెంపకం, నీటి మేనేజ్మెంట్ చర్యలు విస్తృతంగా చేపట్టాలని అన్నారు. మహిళా సంఘాలు, ప్రజలను భాగస్వామ్యం చెయ్యాలని , గ్రామసభల ద్వారా గ్రామాలలో నీటి సంరక్షణ పనులను గుర్తించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి కిష్ట గౌడ్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి కే చంద్రశేఖర్, స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ విద్యా చందన, పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాసరావు, నీటి పారుదుల శాఖ ఈ ఈ అర్జున్ రావు, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి ఎన్ రవి, జిల్లా వ్యవసాయ అధికారి బాబురావు, ఉద్యానవన శాఖ అధికారి సూర్యనారాయణ, పాల్వంచ ఇల్లందు మణుగూరు మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల జుట్టు కత్తిరించిన ఉపాధ్యాయురాలు ని సస్పెండ్ చెయ్యాలి.

## –తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామళ్ళ సత్యం.



తరంగాలు /ఖమ్మం ప్రతినిధి / టీచర్ పై చర్యలు తీసుకోవాలని ఖండించిన తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామళ్ళ సత్యం.ఒక ప్రకటన లో తెలిపారు, విద్యాబుద్ధులు నేర్పించి విద్యార్థులను తీర్చిదిద్దాల్చిన ఉపాధ్యాయిరాలు విద్యార్థుల జుట్టు పెంచుకుని స్కూల్ కి వస్తున్నారని, చెప్పినపని చేయకుండా కటింగ్ చేపించుకోకుండా వస్తున్నారని విద్యార్థుల పై కోపంతో తానే బార్బర్ అవతారం ఎత్తి కత్తెరతో జుట్టు ఇష్టం వచ్చినట్లు, కొరికినట్టు జుట్టు కత్తిరించిన సంఘటన ,జరగటం చాలా దురదృష్టకారం, టీచర్ కు తగదు అని వారు అన్నారు, పెరువంచ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలు శనివారం ఉదయం స్కూల్లో సుమారు ఎనిమిది మంది విద్యార్థులకు జుట్టు కత్తిరించి తలంతా గాట్లు గాట్లుగా పెట్టి పైశాసిక ఆనందం పొందింది.తలంతా గాట్లు పెట్టుకుని విద్యార్థులకు కటింగ్ చేసిన ఉపాధ్యాయిరాలిని సస్పెండ్ చెయ్యాలి జిల్లా అధికారులు డి ఈ ఓ, ఎం ఈ ఓ, లు. పాఠశాలలో చెకింగ్ చేయకపోవటంవలన టీచర్స్ వారు ఇస్తానుసరం ప్రవర్తించి విద్యార్థుల కు నాయ్యం చేయకుండా టైంకి డ్యూటీ కి రాకుండా ఉంటున్నారు కాబ్బటి ఇప్పటికైనా జిల్లా అధికారి మేలుకొని విద్యార్థుల కు నాయ్యం జరిగే ల చర్యలు తీసుకోవాలని తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేసినారు.

# భద్రాచలం వద్ద మూడవ ప్రమాద హెచ్చరిక జారి.

## –జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్




తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి / ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకారంగా గోదావరి పరివాహక ప్రాంతంలో వరద ప్రవాహం క్రమేపి పెరుగుతూ వస్తున్నదని ఈ నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచల పట్టణం వద్ద 28.07.24 సాయంత్రం 4:16 గంటలకు నీటి ప్రవాహం 53 అడుగుల స్థాయికి చేరుకోవడంతో మూడవ ప్రమాద హెచ్చరికను జారీ చేసినట్లు ఆయన తెలిపారు. ముంపు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు జిల్లా యంత్రాంగపు సలహాలు, సూచనలు పాటించాలని చెప్పారు. అధికార యంత్రాంగం, ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ప్రజలు ఇళ్ళ నుండి బయటకి రావొద్దని, అత్యవసర సేవలకు కంట్రోల్ రూము నంబర్లు కు కాల్ చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# గీత కార్మికుల సంక్షేమం విస్మరించిన తెలంగాణ బడ్జెట్

## –మోకుదెబ్బ రమేష్ గౌడ్



**తరంగాలు ప్రతినిధి/నర్సంపేట:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ గీత కార్మికుల సంక్షేమాన్ని విస్మరించిందని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ అన్నారు. నర్సంపేట మండలం సర్వాపురం గ్రామం లోని గౌడ కులస్తుల ఆరాధ్య దైవం రేణుక ఎల్లమ్మ ఆలయం ఆవరణలో జిల్లా కమిటీ సమావేశం శనివారం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క కల్లు గీత వృత్తి దారులకు 68 కోట్లు, నీరా ప్రాజెక్టు కోసం 25 కేటాయించిందన్నారు.గీత కార్మికుల సంక్షేమ కోసం ఐదు వందల కోట్లు అవసరం కాగా అరవై ఎనిమిది కోట్లు ఎలా సరిపోతాయని ఆయన ప్రశ్నించారు. ప్రతి జిల్లాలో నీరా కేఫ్ లు ఏర్పాటు చేస్తే 100 కోట్లు అవసరం కాగా 25 కోట్లు మాత్రమే ప్రభుత్వం కేటాయించిందని పేర్కొన్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వం హయాంలో కార్పొరేషన్ ఏర్పాటు చేసి, దాని ద్వారా గీత కార్మికులకు రుణాలు మంజూరు చేసిందని గుర్తు చేశారు. అలాంటి సౌకర్యం గత పదేళ్లుగా లేకుండా పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ బహిరంగ సభలో వెయ్యి మంది గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. మిగతా కార్మికులందరికి ఉచితంగా సేఫ్టీ మోకులు అందించాలని ఆయన కోరారు. అదే విదంగా గతంలో పెండింగ్ లో ఉన్న 7 కోట్ల 90 లక్షలు మంజూరు చేసున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని వెంటనే ఆ హామీ అమలాయ్యేల చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తాటి, ఈత చెట్ల పెంపకం, నీరా పరిశ్రమ అభివృద్ధి కోసం బడ్జెట్ సవరించి ఐదు వేల కోట్ల రూపాయలు కేటాయించాలని,తాటి, ఈత చెట్ల పై నుంచి పడి చనిపోయిన, శాశ్వత వికలాంగులయినా వారికి ఇచ్చే ఎక్స్ గ్రేషియా 5 నుండి 10 లక్షలకు పెంచాలని రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ రాష్ట్ర ప్రచార కార్యదర్శి గోడిశాల సదానందం గౌడ్,జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, రాష్ట్ర నాయకులు గంప రాజేశ్వర్ గౌడ్,మాచర్ల ఐలుమల్లు గౌడ్,రామగోని సుధాకర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు జూలూరి హరిప్రసాద్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోడిగే మల్లేశం గౌడ్,కోశాధికారి మర్ద గణేష్ గౌడ్,మండల అధ్యక్షులు జనగాం మల్లికార్జున్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లికార్జున స్వామిని దర్శించుకున్న

## –టెస్కబ్ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావు





**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:** ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామివారిని తెలంగాణా రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేనీ రవీందర్ రావు శనివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణా రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ వైస్ చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య, మహబూబ్ నగర్ డిసిసిబి చైర్మన్ కోరమని వెంకటయ్య లతో కలిసి మార్నేనీ రవీందర్ రావు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ దేవస్థాన చైర్మన్ మునగాల సమ్మయ్య,మాజీ సర్పంచ్ దయాకర్,మాజీ ఉపసర్పంచ్ సతిష్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# 26వ సారి రక్తదానం చేసిన సిద్దార్థ



**తరంగాలు ప్రతినిధి/హన్మకొండ:** హనుమకొండ జిల్లా హసనపర్తి మండల కేంద్రానికి చెందిన విజయలక్ష్మి – కుమారస్వామి దంపతుల కుమారుడు సిద్దార్థ అమృత పిల్లల హాస్పటల్ హనుమకొండ లో చికిత్స పొందుతున్న తొమ్మిది నెలల బాబు ప్రజ్వల్ కు అత్యవసరంగా ఓ నెగిటివ్ రక్తం అవసరం ఉండగా , ఓ నెగిటివ్ రక్తం దొరకక ఇబ్బంది పడుతూ కుటుంబ సభ్యులు బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నెరాజు (స్విమ్మర్ రాజు ) సంప్రదించగా వెంటనే ఓ నెగిటివ్ రక్తదాత సిద్దార్థ్ కు సమాచారం ఇవ్వగా వెంటనే స్పందించి ,సురక్ష బ్లడ్ సెంటర్ హనుమకొండ కు వెళ్ళి 26వ సారి రక్తదానం చేయడం జరిగింది.రక్తదానం చేసిన సిద్దార్థ ను బ్లడ్ డోనర్, బ్లడ్ మోటివేటర్ వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ),యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్,కానిస్టేబుల్ బొట్టు కమలాకర్,కోలా రాజేష్ , ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్ , అలువల పృథ్వి ,ఉప్పరపల్లి రాజ్ కుమార్,పాలకుర్తి విష్ణు,ఎస్.కె ముస్తఫా ,తూనం రాము , బిటుకూరి యాకయ్య అభినందించారు.


# స్వధార్ వసతిగృహంలో ఉచిత వైద్య శిబిరం

## –డాక్టర్ అనితా రెడ్డి




**తరంగాలు ప్రతినిధి/హన్మకొండ:** అనురాగ్ హెల్పింగ్ సొసైటీ ,ది. నేషనల్ కన్జుమర్ రైట్స్ కమిషన్ నేషనల్ జాయింట్ సెక్రటరీ ఆద్వర్యంలో చైర్మన్ డాక్టర్ అనితా రెడ్డి స్వధార్ వసతిగృహంలోని మహిళలకు శ్రీ గణపతి సచ్చిదానంద స్వామివారి ట్రస్ట్ సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.డాక్టర్ లక్షీనారాయణ పర్యవేక్షణలో వైద్య పరీక్షలు చేయించి ఉచిత మందులను అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ గత ఎన్నో సంవత్సరాలుగా పెద పిల్లలకు, అనాథలకు, దివ్యాంగులకు, మహిళలకి,వృద్ధులకు ప్రతి రెండు నెలలకు ఒకసారి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వాటిని వినియోగించుకోవాలని ఆరోగ్యం గా ఉంటేనే ఏదైనా సాదించగలమని అన్నారు. వైద్యం చాలా కర్చుతో కూడుకున్నదని కొందరు డాక్టర్ ఫీజు సైతం కట్టుకోలేని పేదరికంతో ఉన్నారని వారి కోసమే ఈ ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నమని డాక్టర్ అనితా రెడ్డి తెలిపారు. డాక్టర్ కంటెం లక్షీనారాయణ మాట్లాడుతూ వర్షకాలములో ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, సీజనల్ వ్యాధులు ఎక్కువగా వస్తాయని, మంచి నీళ్లను ఎక్కువ తాగాలని, వేడి పౌష్టికాహారం తీసుకోవాలని, ఏదైనా ఇబ్బంది కలిగితే వైద్యులను సంప్రదించాలని స్వంత వైద్యం చేసుకుని ప్రాణాలమీదకు తెచ్చుకోవద్దని తెలిపారు. శరీరక, పరిసరాల పరిశుభ్రత ముఖ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనితా రెడ్డి, శైలజ, అరుణ జ్యోతి ,సిబ్బంది పిల్లలు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో రైతు మృతి





**తరంగాలు /చెన్నారావుపేట:** విద్యుత్ షాక్ తో రైతు మృతి చెందిన ఘటన వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం,కోనాపురం గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మండలంలోని కోనాపురం గ్రామానికి చెందిన తుమ్మలపెల్లి రాజేందర్ (రాజిరెడ్డి) వయస్సు(50) అనే రైతు తన పొలంలో రెండు రోజుల క్రితం నాటు వేశాడు. శనివారం నాటు వేసిన పొలానికి నీరు వేయడానికి విద్యుత్ మోటార్ వద్దకు వెళ్లి మోటార్ ఒత్తగా,విద్యుత్ మోటార్ నడవకపోవడంతో విద్యుత్ స్తంభానికి తగిలించిన తీగలను సరిచేస్తుండగా ఒక విద్యుత్ తీగ తన ఒంటికి తాకడంతో విద్యుత్ సరఫరా గురై ప్రమాదవశాత్తు అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. మృతుడికి భార్య తుమ్మలపల్లి పద్మ, కుమారుడు త్రిశూల్,పెద్ద కూతురు స్రవంతి, చిన్న కూతురు సౌజన్య ఉన్నారు. అందులో పెద్ద అమ్మాయికి వివాహం జరిగింది. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు చెన్నారావుపేట ఏఎస్ఐ లక్ష్మణమూర్తి తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ నిబంధనను తొలగించండి

## –బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తూళ్ళ కుమారస్వామి



**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:** ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్న వారికి స్థానిక ఎన్నికల్లో పోటీకి అవకాశం కల్పించాలని టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తూళ్ళ కుమారస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికే అనేక రాష్ట్రాల్లో స్థానిక ఎన్నికల్లో ఎక్కువ మంది పిల్లలు ఉన్న అభ్యర్థులను పోటీకి అవకాశం కల్పించారని ..తెలంగాణ రాష్ట్రంలోనూ మున్సిపల్ ఎన్నికల్లో ఈ పరిమితిని తొలగించారని గుర్తు చేశారు. ప్రభుత్వ0 స్పందించి పంచాయతీరాజ్ ఎన్నికల్లో కూడా ఈ నిబంధన తొలగి0చాలని కోరారు.

# ఆలయం ఆర్చి వద్ద బీటీ రోడ్డు వేయాలి

## –బిజెపి వనపర్తి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము



**వనపర్తి తరంగాలు** వనపర్తి పట్టణం లోని చింతల హనుమాన్ ఆలయం ఆర్చి వద్ద బీటీ రోడ్డు వేయాలని బిజెపి వనపర్తి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము డిమాండ్ చేశారు. రహదారి వెడల్పులో భాగంగా కాంట్రాక్టర్ చింతల హనుమాన్ ఆలయం ఆర్చి రోడ్డును ఎత్తు పెంచడం వలన ఆలయం ఆర్చి వద్ద రోడ్డు క్రిందికి కావడం వలన రోడ్డు గుంతలమయం ఏర్పడిందని తద్వారా భక్తులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయని ఈ ఇబ్బందులను ప్రజాప్రతినిధులు గుర్తించి బీటీ రోడ్డు వేయాలని బచ్చు రాము విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా అబ్దుల్ కలాం వర్ధంతి



**హైదరాబాద్ తరంగాలు** ఎన్టిఆర్ భవన్‌లో భారత రత్న, మాజీ రాష్ట్రపతి, డాక్టర్ ఎ.పి.జె. అబ్దుల్ కలాం వర్ధంతి కార్యక్రమాన్ని తెలంగాణ తెలుగుదేశం పార్టీ నిర్వహించింది. కలాం చిత్రపటానికి తెలుగుదేశం పార్టీ నాయకులు పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి అజ్మీరా రాజునాయక్ మాట్లాడుతూ డాక్టర్ అబ్దుల్ కలామ్ భారతదేశం గర్వించదగ్గ ముద్దుబిడ్డ అని నిరుపేద కుటుంబంలో పుట్టి, పేపర్ బాయ్‌గా ఇంటింటికి పేపర్లు వేసిన కలామ్ దేశంలోనే అత్యున్నత రాష్ట్రపతి పదవిని అధిష్టించడం వెనుక కఠోర పరిశ్రమే కారణం. భారత్‌ను అణుసత్తాక రాజ్యంగా తీర్చిదిద్దటంలో అబ్దుల్ కలాం పాత్ర మరువలేనిది అని వాజ్‌పేయి ప్రధానిగా ఉన్నప్పుడు భారత రాష్ట్రపతి అభ్యర్థిగా డా. అబ్దుల్ కలాం పేరును ఎన్డీయే పక్షాల తరపున శ్రీ నారా చంద్రబాబు నాయుడు ప్రతిపాదించారు అని గుర్తు చేశారు. టిడిపి అబ్దుల్ కలాం ఆశయాలకు అణుగుణంగా పని చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి నియోజకవర్గ పార్టీ ఇన్‌ఛార్జి యాదిలాల్, ఐటీడీపీ ఆర్గన్కెజింగ్ సెక్రటరీ బి.ఎ. నాయుడు, తెలుగుమహిళా రాష్ట్ర కమిటీ ఆర్గన్కెజింగ్ సెక్రటరీ వి. సురేఖ, పార్టీ నాయకులు ఎం.వెంకటేష్‌గౌడ్, రాహుల్ గాంధీ, ఎస్.రాజు తదితరులు పాల్గొన్నారు.




# వాటిని అస్సలు పట్టించుకోను

కీర్తి సురేశ్ కొంతకాలంగా ప్రేమలో ఉన్నదట. తన చిరకాల స్నేహితుడే తన ప్రియుడట. త్వరలోనే అతడ్ని కీర్తి పెళ్లాడబోతున్నదట. గత కొంతకాలంగా కోలీవుడ్ మీడియాలో ఈ వార్త తెగ చక్కర్లు కొడుతున్నది. ఇదిలావుంటే.. కీర్తిసురేశ్ నటించిన 'రఘు తాత' చిత్రం ఆగస్ట్ 15న విడుదల కానుంది. ఈ సందర్భంగా కీర్తి ఆ సినిమా ప్రమోషన్స్‌లో విరివిగా పాల్గొంటున్నది. ఇదే అదనుగా మీడియావాళ్లు పెళ్లి వార్త గురించి కీర్తిని ప్రశ్నించారు. కీర్తి మాట్లాడుతూ 'నా కెరీర్ గురించి, నా పాత్రల గురించి ఎవరైనా వివరణాత్మకంగా విమర్శలు చేస్తే వాటిని తప్పకుండా స్వీకరిస్తా. ఎందుకంటే విమర్శల వల్ల జాగ్రత్త పడొచ్చు. కొత్త విషయాలు తెలుసుకోవచ్చు. కానీ నా వ్యక్తిగత విషయాల గురించి కామెంట్ చేస్తే మాత్రం అస్సలు పట్టించుకోను. పరిగణనలోకి తీసుకోను కూడా. ఒకవేళ పొరపాటున పట్టించుకుంటే, మీరంతా కలిసి ఆ అబద్ధాన్ని నిజం చేసేస్తారు' అంటూ అందంగా నవ్వేసింది కీర్తిసురేశ్.



# బోనాల కానుకగా నేడు మిస్టర్ బచ్చన్ టీజర్ విడుదల

మాస్ మహరాజా రవితేజ, దర్శకుడు హరీశ్ శంకర్ కాంబోలో వస్తున్న తాజా చిత్రం 'మిస్టర్ బచ్చన్'. 'నామ్ తో సునా హోగా' అనేది ఈ సినిమా ట్యాగ్‌లైన్. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే ఈ మూవీ నుంచి షో రీల్‌తో పాటు పాటలు విడుదల చేయగా ఫుల్ రెస్పాన్స్ వచ్చింది. అయితే ఈ సినిమాను ఇండిపెండెన్స్ కానుకగా ఆగష్టు 15న విడుదల చేయనున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించిన విషయం తెలిసిందే. విడుదలకు ఇంకా 18 రోజులే ఉండడంతో ప్రమోషన్స్ వేగం పెంచింది. ఇందులో భాగంగా ఈ మూవీ నుంచి టీజర్ అప్‌డేట్‌ను ప్రకటించింది చిత్రయూనిట్. ఈ మూవీ టీజర్‌ను బోనాల పండుగ కానుకగా ఆదివారం విడుదల చేయనున్నట్లు తెలిపింది. మిరపకాయ్ సినిమా తర్వాత రవితేజ, హరీశ్ శంకర్ కాంబోలో ఈ సినిమా వస్తుండడంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. రవితేజ ఈ చిత్రంలో అమితాబ్‌బచ్చన్ అభిమానిగా కనిపించనున్నాడు. ఈ చిత్రంలో రవితేజ ఇన్‌కమ్ టాక్స్ ఆఫీసర్‌గా కనిపించబోతున్నాడు

# యానిమల్‌తో ఎంతో నేర్చుకున్నా: తృప్తి దిమ్రీ

యానిమల్'తో సూపర్ సక్సెస్ సొంతం చేసుకున్న నటి త్రిప్తి దిమ్రి. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె 'యానిమల్ పార్క్' గురించి స్పందించారు. రణ్‌బీర్ కపూర్, రష్మిక జంటగా నటించిన యాక్షన్ డ్రామా 'యానిమల్' ఇందులో జోయాగా కనిపించి యువత మనసు దోచేశారు నటి త్రిప్తి దిమ్రి. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో పాల్గొని.. 'యానిమల్'పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆ సినిమా తన కెరీర్‌కు ఏవిధంగా ఉపయోగపడిందనేది చెప్పారు. 'యానిమల్ పార్క్' గురించీ మాట్లాడారు. యానిమల్' నా కెరీర్‌కు ఎంతో ఉపయోగపడింది. దాని తర్వాత నాకు అభిమానులు ఎక్కువయ్యారు. నా గత చిత్రాలను చూస్తున్నారు. అందులో భాగమైనందుకు ఆనందంగా ఉన్నా. ఎంతోమంది గొప్ప నటీనటులతో వర్క్ చేయడం వల్ల ఎన్నో విషయాలు నేర్చుకున్నా. మా చిత్రానికి తీవ్ర విమర్శలు వచ్చినమాట వాస్తవమే. సినీరంగంలో ఇలాంటివి సాధారణమేనని నా భావన. ప్రతిఒక్కరూ ఏదోఒక సమయంలో ఇలాంటివి ఎదుర్కొంటూనే ఉంటారు అని తెలిపారు. నిజం చెప్పాలంటే.. సినీప్రియుల మాదిరిగానే నాక్కూడా 'యానిమల్ పార్క్' ఎప్పుడు మొదలవుతుందో తెలియదు. ఆ సినిమా కథ ఏమిటి? షూటింగ్ ఎప్పటినుంచి ప్రారంభిస్తారు? అనే విషయాలపై ఏమాత్రం అవగాహన లేదని చెప్పారు. 'యానిమల్'ను సందీప్‌రెడ్డి వంగా తెరకెక్కించారు. తండ్రీ తనయుల సెంటిమెంట్‌తో రూపొందించారు. ఇందులో తీవ్ర హింసను ప్రోత్సహించడం ఏం బాలేదంటూ గతంలో పలువురు బాలీవుడ్ దర్శక – నిర్మాతలు, రచయితలు విమర్శలు చేశారు. 'యానిమల్'కు కొనసాగింపుగా 'యానిమల్ పార్క్' రానుంది. 'యానిమల్ పార్క్' చిత్రీకరణను 2026లో ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నాం. మొదటిభాగం కన్నా మరింత భారీగా.. హింసాత్మకంగా.. ప్రేక్షకుల ఊహాలకు అందని యాక్షన్ సన్నివేశాలతో దీన్ని తీర్చిదిద్దుతున్నా' అని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో సందీప్‌రెడ్డి వంగా తెలిపారు.



# అక్టోబర్ 4న జపాన్‌లో హను-మాన్ విడుదల

తేజ సజ్జా హీరోగా ప్రశాంత్ వర్మ తెరకెక్కించిన చిత్రం 'హనుమాన్' సినిమా జపాన్‌లో రిలీజ్‌కు సిద్ధమైంది. అక్టోబర్ 4న అక్కడి ఈ చిత్రం అలరించనుంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ చిత్ర దర్శకుడు ప్రశాంత్ వర్మతాజాగా ట్వీట్ చేశారు. 'విడుదలైన అన్నిచోట్ల సెన్సేషన్ క్రియేట్ చేసిన 'హనుమాన్' ఇప్పుడు జపాన్ ప్రేక్షకుల ముందుకు రానుంది. అక్కడి వారికి వినోదాన్ని పంచనుంది. అక్టోబర్ 4న జపనీస్ సబ్‌టైటిల్ వెర్షన్ విడుదల కానుందని పేర్కొన్నారు. దీనికి హ్యాష్‌ట్యాగ్ జత చేశారు. సూపర్ హీరో కథకు ఇతిహాసాన్ని జోడించి తీసిన ఈ చిత్రంలో తేజ సజ్జా హీరోగా నటించగా.. అమృతా అయ్యర్ కథానాయికగా నటించారు. వరలక్ష్మి శరత్‌కుమార్, వినయ్ రాయ్, గెటప్ శ్రీను, వెన్నెల కిషోర్ కీలక పాత్రల్లో కనిపించారు. రూ.40 కోట్ల వ్యయంతో తెరకెక్కిన ఈ చిత్రం సుమారు రూ.300 కోట్లకు పైగా వసూలు చేసినట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ఈ చిత్రానికి 'జై హనుమాన్' రానుందని చిత్రబృందం ఇప్పటికే ప్రకటించింది. 'శ్రీరాముడికి హనుమంతుడు ఇచ్చిన మాటేమిటి?' అనే ప్రశ్నకు సమాధానంగా 'జై హనుమాన్' రూపుదిద్దుకోనుంది. 2025లో ఈ సినిమా విడుదల కానుంది. జనవరి నెలలోనే ప్రీ ప్రొడక్షన్ పనులు మొదలయ్యాయి. 'హను-మాన్' కంటే వందరెట్లు భారీ స్థాయిలో 'జై హనుమాన్' ఉంటుంది. సీక్వెల్‌లో తేజ సజ్జా హీరో కాదు. హనుమంతు పాత్రలో కనిపిస్తాడు. హీరో ఆంజనేయ స్వామి. ఆ పాత్రను స్టార్ హీరో చేస్తారు అని ప్రశాంత్ ఓ ఇంటర్వ్యూలో చెప్పారు.






# అల్లరి నరేశ్ కొత్త సినిమా ప్రారంభం

వరుస సినిమాలతో ప్రేక్షకులను పలకరించే అల్లరి నరేశ్ తాజా సినిమా పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. మెహర్ తేజ్ దీనికి దర్శకత్వం వహించనున్నారు. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ వచ్చే వారం నుంచి మొదలుకానున్నట్లు చిత్రబృందం తెలిపింది. 'మీరు అతని కంటి నుంచి తప్పించుకోలేరు' అనే క్యాప్షన్‌తో దీనికి సంబంధించిన ఫొటోలను నిర్మాణ సంస్థ షేర్ చేసింది. నరేశ్ 63వ చిత్రంగా తెరకెక్కనున్న ఇందులో యంగ్ హీరోయిన్ రుహానీ శర్మ కీలకపాత్రలో కనిపించనున్నారు. దీనికి సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలోనే వెల్లడించనున్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై ఇది రానుంది. దీపికా పదుకొణెతో ఇంటిమేట్ సీన్స్.. భయాందోళనకు గురయ్యా: బాలీవుడ్ నటుడు ఆ.. ఒక్కటీ అడక్కు' అంటూ ఇటీవల నవ్వులు పంచిన అల్లరి నరేశ్ ప్రస్తుతం 'బచ్చల మల్లి'తో బిజీగా ఉన్నారు. సుబ్బు మంగదేవి దీన్ని తెరకెక్కిస్తున్నారు. నరేశ్ మాస్ రగ్గడ్ లుక్‌లో మునుపెన్నడూ చూడని విధంగా కనిపించనున్న ఈ చిత్రంలో ఆయన సరసన అమృత అయ్యర్ ఆడిపాడనున్నారు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**